

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
గురువారం | 8 మే 2025


# పేదల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత

- ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- 2029లో కూటమి అధికారంలోకి రావాలి
- అప్పుడే ప్రజాస్వామ్య మనుగడ, రాష్ట్రాభివృద్ధి
- నిబద్ధత కలిగిన నేత ఎమ్మెల్యే ఏలూరి
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు ఏలూరి
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మేజర్‌న్యూస్: ప్రజల సంక్షేమ లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని గృహనిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో, జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థ సారధి, శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు చేతుల మీదుగా 37 మంది లబ్ధిదారులకు రూ. 28,85,002 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని, పేదలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి అనేక చర్యలు చేపడుతుందని అన్నారు. 2029లో మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని అప్పుడే ప్రజాస్వామ్యం మనుగడ, అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని మంత్రి సూచించారు. గత ప్రభుత్వం కంటే సంక్షేమ పథ కాలను అత్యధికంగా అందిస్తున్నామని రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు అందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎమ్మెల్యే ఏలూరి విశేష ప్రజాదరణ కలిగిన నేత అని మంత్రి పేర్కొన్నారు. ప్రజా సమస్యలకే ఎమ్మెల్యే ఏలూరి అత్యధిక ప్రాధాన్యత ఇస్తాడని అభివృద్ధి సంక్షేమం తప్ప వేరే ఆలోచన ఉండదన్నారు. వివాద రహితుడిగా అభివృద్ధి కాముకుడిగా మంచి పేరు ఉందన్నారు.ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీకి నిబద్ధత కలిగిన నేతగా ముఖ్య మంత్రి చంద్రబాబుకు అత్యంత సన్నితుడన్నారు. ఉన్నత ఆశయాలు కలిగిన స్వార్థం లేకుండా నియోజకవర్గా అభివృద్ధి లక్ష్యం అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రంలో పేదలకు ఎంతో మేలు జరుగుతుంది. తమ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్య సంరక్షణకు ఎల్లప్పుడూ

మిగతా 3లో





## కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి

బొట్లపాలెం తిరునాళ్లలో డాక్టర్ లక్ష్మి, సాగర్ దంపతులు, మాజీ ఎమ్మెల్యే పాపారావు

3 లో...



# అల్లూరి సీతారామరాజు ఆశయాలతో ముందుకు సాగాలి

**వర్ధంతిలో మన్యం వీరునికి కలెక్టర్ అన్సారియా, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్ ఘన నివాళి**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మన్యం వీరుడు, స్వాతంత్ర్య పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకుని బుధ వారం ఒంగోలులోని మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు, సంతనూతలపాడు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు, బి.ఎన్.విజయకుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, పలు సంఘాల నేతలు, జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమన్నారు. అల్లూరి సీతారామరాజు చేసిన స్వాతంత్ర్య పోరాటం ఎందరో వీరులకు స్ఫూర్తినిచ్చిందని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల న్నారు. ఒంగోలుశాసన సభ్యులు దామచర్ల జనార్దన్‌రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారికి ఎదురునిలిచి అడవి బిడ్డలకు అండగా నిలిచి 27 సంవత్సరాల వయస్సు లోనే ప్రాణత్యాగం చేసిన యోధుడు అల్లూరి అన్నారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో

మిగతా 3లో

# విపత్కర పరిస్థితులను ధీటుగా ఎదుర్కొంటాం

- జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధం
- బస్టాండ్, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో మాక్‌డ్రిల్
- పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సంఘ విద్రోహ చర్యలను నిర్వీర్యం చేయుట, సమాజంలో శాంతి భద్రతలు పరిరక్షణ, పౌరులకు భద్రతా భావాన్ని కల్పించే చర్యల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్‌ల పర్యవేక్షణలో బుధవారం ఒంగోలు రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, జిల్లా పలు ప్రదేశాలలో అగ్ని పేలుడు, ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడినప్పుడు, ఎక్సప్లోజిప్స్ అనుమానాస్పదమైన బ్యాగు ఉంచి ఆ ప్రదేశంలో దాన్ని గుర్తించి చేపట్టాల్సిన భద్రతా చర్యలు, సైరన్లు మోగినప్పుడు తక్షణమే ఏమి చేయాలి రక్షణ కోసం ఎలాంటి చర్యలు చేపట్టాలనే విషయాలపై స్పెషల్ పార్టీ పోలీసులు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఫైర్, హెల్త్ సిబ్బంది వెంటనే చేపట్టే చర్యలు సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజలు భద్రతా పరంగా తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆ ప్రదేశానికి ఎవరిని వెళ్లకుండా పౌరులు బాధ్యతగా వ్యవహరించటం గురించి, పోలీసులు చేసే విధివిధానాలు గురించి క్షుణ్ణంగా ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారు. రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్‌లో అనుమానాస్పదంగా బ్యాగు ఉన్నట్లు వచ్చిన సమాచారంపై వెంటనే పోలీసులు బీడీ టీం, స్పెషల్ పార్టీ సిబ్బంది,

మిగతా 3లో









సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# అంబేద్కర్ నాటక ప్రదర్శన కరపత్రం ఆవిష్కరించిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపియస్) ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రం, నాటకం ఈనెల 10వ తేదీన చీరాలలో అంబేద్కర్ భవన్లో జరుగుతున్న కరపత్రంను జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆవిష్కరించారు. రాజ్యాంగ నిర్మాత, అనేకమందికి స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం పై రూపొందించిన నాటకం ను కుటుంబ సమేతంగా చూడాలని జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన పత్రికా సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర మాజీ సహాయ కార్యదర్శి టి కృష్ణమోహన్, కెవిపిఎస్ చీరాల పట్టణ ఉపాధ్యక్షులు యన్ బాబురావు మాట్లాడుతూ ఆధునిక రంగస్థలం అరుగు పైన విశ్వ జ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రం, నాటకం కెవిపిఎస్ ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారి సహకారంతో సంఘం ,చరణం, గచ్చామి అనే కళారూపం ద్వారా డాక్టర్ అంబేద్కర్ జీవితచరిత్రను సామాజిక చైతన్య సాంస్కృతి ఉత్సవాల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 22న కర్నూల్ లో ప్రారంభమై ఈనెల 10వ తేదీన చీరాలలోని బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ భవన్లో జరుగుతున్నాయని అందరూ కుటుంబ సమేతంగా వచ్చి జయప్రదం చేయాలని కోరారు. సమాజమే తన కుటుంబంగా భావించి, కన్నబిడ్డ చావు ను కూడా, వెలివాడల బతుకు భద్రత కోసం త్యాగించిన ధీరుడు, మనువాద పై పోరాటం నిర్వహించి, భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనేకమందికి ఆదర్శవంతంగా ఉన్నారు. అలాగే అంబేద్కర్ పై కేంద్ర ప్రభుత్వం విషం జిమ్ముతున్న నేపథ్యంలో అయన త్యాగాలను ప్రజలకు తెలియజేయడం కోసం ఈ నాటకం వేయించటం జరుగుతున్నది. ఈనెల 10వ తేదీన సాయంత్రం చీరాలలో అంబేద్కర్ భవన్లో జరుగుతున్న నాటకం జయప్రదం చేయాలని కోరారు.

## అల్లూరి చిత్రపటానికి నివాళులర్పించిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు 101 వ వర్ధంతి పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: మహనీయుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువత నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా బుధవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి విఠలేశ్వర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నివాళులర్పించిన పురపాలక కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ కార్యాలయ లో మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథ రెడ్డి అల్లూరి సీతారామరాజు 101 వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ లక్ష్మయ్య, డిప్యూటీ ఇంజనీరింగ్ కృష్ణారెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ జబ్బర్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, కరుణ, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయులు: విన్నకోట



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: విప్లవ జ్యోతి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడని బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ కొనియాడారు. బాపట్ల పట్టణం పటేల్ నగర్ విన్నకోట క్యాంప్ కార్యాలయం లో బుధవారం అల్లూరి సీతారామరాజు 101 వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షుడు గోట్టిపాటి శ్రీకృష్ణ, జనసేన నాయకులు పసుపులేటి మహేష్, విష్ణు మొలకల చంద్రమోహన్, తిరుమలశెట్టి సాగర్, చిలకల సురేంద్ర, దాసరి వినోద్, కంచర్లపల్లి నరేంద్ర, పడమటి ధర్మారావు గౌడ్, సాయిన రాంబాబు, దండుప్రోలు కిషోర్ పాల్గొన్నారు.

## ధర్మకర్తల నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ లింగోద్భవ స్వామి వారి దేవస్థానము, శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానము, శ్రీ బండ్లమ్మ అమ్మవారి దేవస్థానములకు సంబంధించిన ధర్మకర్తల మండలి నియామకపు నోటిఫికేషన్ దేవదాయ ధర్మదాయ శాఖ ఏపీ విజయవాడ వారి ఉత్తర్వుల ప్రకారము ఈ నెల ఏడవ తారీకు నుండి 20 రోజుల లోపు అనగా ఈనెల 26 తారీకు లోపు ఆసక్తి గలవారు దేవదాయ శాఖ నియమ నిబంధనలననుసరించి తమ తమ దరఖాస్తులను జిల్లా దేవాదాయ శాఖ అధికారి బాపట్ల వారికి ఈనెల 26వ తారీకు లోపు దరఖాస్తులను అందజేయవలసినదిగా పై దేవస్థానముల కార్య నిర్వహణ అధికారి జి నరసింహామూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉగ్రవాదం అంతం.. మోడీజీ పంతం



రేపల్లె, మేజర్‌న్యూస్: ఆపరేషన్ సింధూరాపై రేపల్లె జనసేనపార్టీ తరఫున హర్షం వ్యక్తం చేస్తున్నాము ఉగ్రవాదాన్ని అంతం చేయడమే ప్రధాని నరేంద్ర మోడీ పంతమని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ అన్నారు. పాక్ ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్ పేరిట చేసిన దాడులను స్వాగతిస్తు మన్నారు. ఈ సందర్భంగా రాసం శెట్టి మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ విజ యంతో భారతదేశ సైనికుల సత్తా ప్రపంచానికి మరోసారి తెలిసిందని అన్నారు. టెర్రరిస్టు స్థావరాలపై మన దేశ సైనికులు చేసిన దాడి దృశ్యాలను ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారని తెలిపారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వం కోసం మోడీ అనుసరిస్తున్న విధానాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సింధూర్ దాడులతో ఉగ్రవాదులకు పహల్గాం కిరాతక దాడి దేశ ప్రజలను కలచివేసిందని, కిరాతక ఉగ్రవాదులను అణచివేసే దిశగా ప్రభుత్వం దాడులు నిర్వహించటం అభినందనీయమ న్నారు. అమాయకులపై దాడి చేసిన ఉగ్రవాదులను, అంతమొందించేలా భారత్ చేసిన దాడులకు ప్రపంచ దేశాలన్నీ మద్దతు తెలపటం, దేశానికే గర్వకారణం అన్నారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి దేశంలో అంతర్గత కలహాలు సృష్టించాలని ప్రయత్నించిన పాక్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలను భారత ప్రజలు కుల మతాలకతీతంగా సమైక్యంగా ఆపరేషన్ సింధూర్‌తో తిప్పి కొట్టారని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు ఏపూరి సురేష్, దేవరపల్లి గురు బ్రహ్మ, పరిశా రాజు, షేక్ అక్రమ్, కొక్కిలిగడ్డ వంశీకృష్ణ, రేపల్లె రవి పాల్గొన్నారు.

# అల్లూరి, రవీంద్రనాథ్, ఆత్రేయల జయంతి సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సాహిత్య రంగంలో నోబెల్ బహుమతి సాధించి భారత దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడింప చేసిన మహాకవి కవి రవీంద్రనాథ్ ఠాగూర్ అని ప్రముఖ సాహితీ వేత్త అబ్దుల్ ఖాదర్ జీలాని పేర్కొన్నారు .సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారు పేటలో జరిగిన రవీం ద్రనాథ్ ఠాగూర్ 164వ జయంతి సభకు అబ్దుల్ ఖాదర్ జీలాని అధ్యక్షత వహించారు. నోబెల్ బహుమతి పొందిన గీతాంజలి కావ్య సంపుటి లో ఠాగూర్ భగవంతుని ఉనికిని ప్రపం చానికి చాటి చెప్పారని తెలియజేశారు. సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ ఆచార్య ఆత్రేయ మనసు కవిగా ప్రఖ్యాతి నొందారన్నారు. సాహితీ భారతి ఉపా ధ్యక్షులు మద్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశ స్వాతంత్ర్యం కోసం నవ్వుతూ ప్రాణాలర్పించిన అమరవీరుడు అని ప్రశంసించారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ ఆత్రేయ కేవలం పాట లే కాక 150 పైచిలుకు చిత్రాలకు సంభాషణలు కూడా రచించి తెలుగు ప్రేక్షకులను రంజింప చేశారన్నారు. సాహితీ భారతి సభ్యులు దగ్గు మల్లి శామ్యూల్ మాట్లాడుతూ ఠాగూర్ భారత జాతీయ గీతం అయిన జనగణమన గీతాన్నే కాక బంగ్లాదేశ్ జాతీయగీతమైన అమర్ సోనార్ బంగ్లా గీతాన్ని కూడా రచించి విశ్వకవి గా ప్రఖ్యాతి చెందారన్నారు. ఈ సభలో ఏం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొద్దుపల్లి శ్రీరామ చంద్రమూర్తి, కాళిదాసు ప్రసంగిం చారు.

# వేసవి విజ్ఞాన తరగతుల్లో పిల్లలకు పోటీలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలో గ్రంథాలయంశాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన పాఠశాల ఆవరణ లో నిర్వహిస్తున్న వేసవిశిక్షణ తరగతుల్లో బుధ వారం పిల్లలకు వివిధ రకాల పోటీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, చదరంగం పోటీలు అదేవిధంగా యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రంథాలయంశాఖ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమని అదేవిధంగా పిల్లలకు ఉత్సాహంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు ఆళ్ల భాస్కరరావు, ఉపాధ్యాయులు యన్.వెంకటరామయ్య, ప్రమీల, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## ద్రాక్షాయమ్మ నేత్రదానం


వేటపాలెం, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ వేటపాలెం ఆధ్వర్యంలో నేత్రదానం జరిగింది. వేటపాలెం రావూరిపేట గ్రామంకు చెందిన పర్వత రెడ్డి రామారావు తల్లి ద్రాక్షాయమ్మ (86 సంవత్సరాలు) వయస్సు మంగళవారం సాయంత్రం మృతి చెందగా, కుటుంబ సభ్యుల సమాచారం మేరకు రోటరీ అవయవ నేత్రదాన సహాయ కేంద్రం ప్రతినిధులు పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి సిబ్బందిని రంపించి మృతురాలి కార్నియాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, వేటపాలెం రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్తు షాక్‌తో మహిళ మృతి



రేపల్లె మేజర్ న్యూస్: రేపల్లె పట్టణ పరిధిలోని ఇసుకపల్లి 17 వ వార్డ్ కు చెందిన మోపిదేవి వెంకట శివ నాగేశ్వరావు భార్య మోపిదేవి సుమతి (41 ) బుధవారం ఇంటి ప్రక్కన గల నిమ్మ చెట్లకు నీళ్ళు పోస్తుండగా నిమ్మ చెట్టు ప్రక్కనే ఉన్న కరెంట్ పోల్ కు ఆనుకుని ఉండడము వలన నిమ్మ చెట్టుకు కరెంట్ వచ్చి మోపిదేవి సుమతి కరెంట్ షాక్ తగిలి క్రింద పడిపోగా అది గమనించిన ఆమె భర్త వెంటనే రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్ళగా డాక్టర్ చూసి చనిపోయినట్లు నిర్ధారించారని మృతురాలి భర్త ఇచ్చిన పిర్యాదు మేరకు రేపల్లె పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లిఖార్జునరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 40 మందికి లేట్ ఆధార్ మంజూరు



వేటపాలెం, మేజర్‌న్యూస్: యానాది సంఘాల మహాకూటమి ఆధ్వర్యంలో వేటపాలెం మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయితీ, రామన్నపేట పంచాయతీల పరిధిలోని కొనిజేటి నగర్ కాలనీ, వినాయకపురం, బాపయ్య నగర్, న్యూ రోశయ్య కాలనీ, పార్వతీపురం కాలనీల 18 సంవత్సరాలు పైబడిన ఆధార్ లేని 40 మంది యానాదులకు ఆధార్ ఎన్రోల్మెంట్ చేసుకొనుటకు బాపట్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డిఓ ద్వారా వచ్చిన టు వంటి లేట్ బర్త్ సర్టిఫికెట్లు వేటపాలెం తహసిల్దార్ పి.పార్వతి, ఎంపీడీవో రాజేష్ చేతుల మీదగా బుధవారం లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర అధికార ప్రతినిధి యాకసిరి నరసింహారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటగిరి సంజీవరావు, రాష్ట్ర యూత్ ఆర్గనైజర్ గందళ్ల నరేష్, బాపట్ల జిల్లా అధ్యక్షుడు నక్క నాగేశ్వరరావు, రామన్నపేట వార్డు నెంబర్ చౌటూరు లక్ష్మి, వేటగిరి ఆదెమ్మ, పొట్లూరు శ్రీను, పొన్నం జాలయ్య, చేవూరి పావని, మల్లవరపు కోటేశ్వరరావు, ఇండ్ల గురవయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.




# కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి

### అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

### బొట్లపాలెం తిరునాళ్లలో డాక్టర్ లక్ష్మి, సాగర్ దంపతులు, మాజీ ఎమెల్యే పాపారావు

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో అభివృద్ధి పరుగులు తీస్తుందని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. బొట్లపాలెం శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ల సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభను సందర్శించి ప్రసంగించారు. రాష్ట్రంలోని ఆర్థిక వనరులను ఉపయోగించుకొని సంపద సృష్టించి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను చంద్రబాబు కల్పించనున్నట్లు చెప్పారు. ప్రజా రాజధాని అమరావతి, ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టులు శరవేగంతో పూర్తవుతున్నాయని తెలిపారు. అదేవిధంగా దర్శి నియోజకవర్గంలో చంద్రబాబు మంత్రి నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారాలతో అభివృద్ధి చేస్తానని తెలిపారు నియోజకవర్గంలోని గ్రామాలలో మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు పెద్దపేట వేసినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన పలు పనులను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు కార్యక్రమానికి ముందుగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సాగర్ దంపతులు, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు పూజలు నిర్వహించారు. తిరునాళ్ల సందర్భంగా దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సీఐ రామారావు, ఎస్ఐఎం మురళి 60 మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. డాక్టర్ లక్ష్మీ దంపతులు మాజీ ఎమ్మెల్యే పాపారావు, టిడిపి నాయకులను బొట్లపాలెం టిడిపి కార్యకర్తలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు తెలుగు యువత అధ్యక్షులు చిన్న బొట్లపాలెం టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పేదల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత

**మొదటి పేజీ తరువాయి** కృషి చేస్తామని, ఇది పేదల ప్రభుత్వం ప్రజల మంచి కోరే ప్రభుత్వం కష్టాల్లో బాధల్లో ఉన్న ప్రజలకు ఆసరాగా ఉండే ప్రభుత్వం. ఇప్పటివరకు నియోజకవర్గంలో 730 మందికి 4.65 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కేవలం పర్చూరు నియోజకవర్గంలోని నిరుపేదలకు ఈ సహాయనిధి అందిందని గర్వంగా చెప్పగలుగుతున్నానని ఎమ్మెల్యే సాంబశివరావు అన్నారు.

## అల్లూరి సీతారామరాజు ఆశయాలతో ముందుకు సాగాలి

**మొదటి పేజీ తరువాయి** బ్రిటిష్ వారిని ధైర్యంగా ఎదురొడ్డి వీరోచితంగా ప్రాణాలు విడిచిన మహానాయకుడు అల్లూరి సీతారామరాజు అని, వీరు చేసిన త్యాగాలు వెలకట్టలేనివన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి వరలక్ష్మి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి అంజల, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ, పలు సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.



# నిలిచిపోతున్న గ్రామీణ ప్రాథమిక వైద్యసేవలు

### జిల్లా వ్యాప్తంగా పది రోజులుగా నిరవధిక సమ్మెలో 362 మంది ఉద్యోగులు

బాపట్ల, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంత ప్రజలు చిన్నపాటి వైద్య సేవలకు సొంత వైద్యాన్ని చేసుకుంటూ ప్రాణం మీదికి తెచ్చుకోవటాన్నీ గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించటానికి కమ్యూనిటీ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగా 2019 ఫిబ్రవరి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పేరుతో దేశంలోని అన్ని గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించాలని లక్ష్యంతో,




కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఉద్యోగాలను భర్తీ చేసింది. గత ఆరు సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. జిల్లాలో 362 మంది సిహెచ్ఓల నియామకం జరిగింది. గర్భిణీలు, తల్లులు, పిల్లలు వైద్య విషయాలలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పాత్ర కీలకంగా ఉంటుంది. గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అన్ని సర్వేలలో వీరు చేపట్టిన విధానమే కీలకంగా పరిగణించబడుతుంది. ఉద్యోగ నియామకాల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల ప్రకారం డిమాండ్లు నెరవేర్చే వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఉద్యోగులు గత నెల 28 నుండి నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక వైద్యసేవలు పూర్తిగా నిలిచిపోయాయి.

**రెగ్యులరైజ్ చేయాలి: యూనియన్ జిల్లా కార్యదర్శి త్రినయని**

రాష్ట్ర ప్రభుత్వం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నియామకం సందర్భంగా ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఆరు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న ప్రతి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ను రెగ్యులర్ చేయాలని యూనియన్ జిల్లా కార్యదర్శి త్రినయని డిమాండ్ చేశారు. బాపట్ల జిల్లా కేంద్రంలోని డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయ ఆవరణలో గత 8 రోజులుగా నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నామన్నారు.

**డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి: సిహెచ్ఓ కె.రాజా**

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ద్వారా గ్రామీణ ప్రాంత నిరుపేద ప్రజలకు ప్రాథమిక వైద్యసేవలు అందిస్తూ ప్రభుత్వ సంక్షేమ విధానాలను ప్రజలకు చేరవేస్తున్న సిహెచ్ఓల న్యాయమైన కోరికల పరిష్కారం చేయాలని రాజా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఎన్‌హెచ్ఎం ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ జరగాలని, పని ఆధారిత ప్రోత్సాహకాలను క్రమబద్ధీకరించాలని, డిమాండ్ చేశారు.

# బ్రహ్మం గారి ఊరేగింపులో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన సందర్భంగా ఊరేగింపులో దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ దంపతులు పాల్గొన్నారు. స్వామివారికి డాక్టర్ లక్ష్మీ దంపతులు పూజలు నిర్వహించారు. దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చిన్నా, కె.శ్రీనుబాబు, నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, టిడిపి,





జనసేన, బీజేపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# విపత్కర పరిస్థితులను ధీటుగా ఎదుర్కొంటాం

**మొదటి పేజీ తరువాయి** డాగ్స్ స్క్వాడ్‌తో సంఘటన ప్రదేశానికి చేరుకుని తనిఖీలు చేపట్టారు. స్పెషల్ పార్టీ, బీటీ టీం సిబ్బంది రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ చుట్టుపక్కల క్షుణ్ణంగా పరిశీలించి అనుమానస్పద బ్యాగ్ ను గుర్తించారు. ఆ బ్యాగులో పేలుడు పదార్థాలు ఉన్నట్లుగా స్నాపర్ డాగ్ గుర్తించింది. ప్రజలు ఆ ప్రదేశానికి ఎవరిని వెళ్లకుండా క్యూ మేనేజర్ ఏర్పాటు చేశారు. పోలీసు సిబ్బంది బాంబు డిస్పోజల్ సూట్ ధరించి ఆ ఎక్స్ప్లోజివ్ నిర్వీర్యం చేశారు.

**ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొంటాం: కలెక్టర్ అన్సారియా**

జిల్లా కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కీలకమైన కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉన్న 244 జిల్లాలను భద్రతా పరంగా ప్రత్యేకంగా గుర్తించి మాక్ డ్రిల్స్ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ క్రమంలో మన రాష్ట్రంలో విశాఖపట్నం జిల్లాను ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు. అయితే కీలక ప్రభుత్వ సంస్థలు ఉన్న అన్ని ప్రదేశాలలోనూ మాక్ డ్రిల్స్ నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశించినందున ఒంగోలు రైల్వే స్టేషన్, బస్సు స్టేషన్‌లలో ఈ మాక్ డ్రిల్స్ నిర్వహించినట్లు చెప్పారు. నిజంగా ఉపద్రవం సంభవిస్తే ఎలా ఎదుర్కోవాలి.. వివిధ శాఖల సన్నద్ధత సమన్వయలోపాలను తెలుసుకోవడం, ఇలాంటి సమయాలలో ఎలా వ్యవహరించాలో ప్రజలకు తెలియజేసేందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఎలాంటి పరిస్థితినైనా సమర్ధంగా ఎదుర్కొంటామని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని చెప్పారు.

**ప్రజలు అప్రమత్తతపై మాక్ డ్రిల్: ఎస్పీ ఏఆర్ దామోదర్**

ఈ సందర్భంగా ఎస్పీ ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ సింధూర ఆపరేషన్ నేపథ్యంలో ఎక్సప్లోజివ్స్ అనుమానాస్పదమైన బ్యాగు, ఉగ్రవాదులు దాడులు చేపడితే ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టాలనే దానిపై మాక్ డ్రిల్ నిర్వహించమని, ఏదైనా ప్రదేశంలో సంఘ విద్రోహశక్తులు దాడులు చేస్తే అన్ని శాఖలు సంయుక్తంగా విధులు నిర్వహించి ప్రాణ నష్టం, ఆస్థి నష్టం లేకుండా తీసుకోవలసిన చర్యలు, విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజలు ఏవిధంగా అప్రమత్తంగా వ్యవహరించాలనే విషయాల గురించి పౌరులకు అవగాహన కల్పించమన్నారు. ఏమైనా అనుమానస్పదంగా బ్యాగులు, వ్యక్తులు, ఇతర వస్తువులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 సమాచారం అందించాలని పోలీస్ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, ఆర్డీఓ లక్ష్మీప్రసన్న, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, ఆర్ఐలు రమణ రెడ్డి, సీతారామిరెడ్డి, ఏఆర్ ఎస్సైలు, ఇతర శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజువ్వాలపాడు గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ఉపాధి అవకాశాలు పెంచేందుకు ఆర్థిక వృద్ధిని పెంచేందుకు ప్రవేశపెట్టిన యంఎస్‌యం ఈ పార్క్‌కు మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి బుధవారం ఉదయం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ అనేది భారతదేశంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి, ప్రోత్సాహనం కోసం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పరిచిన ఒక వ్యవస్థఅని వీటి ముఖ్య ఉద్దేశం సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించడం. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను సృష్టించడం. భారత ఆర్థిక వ్యవస్థకు ఈ రంగం ద్వారా సహాయపడటం. మైక్రో పెట్టుబడి రూ. 1 కోటి లోపు మరియు టర్నోవర్ రూ. 5 కోట్లకు మించకుండా ఉండాలి. చిన్న తరహా పెట్టుబడి రూ. 2 కోట్లకు మించకుండా మరియు టర్నోవర్ రూ.50 కోట్లకు మించకుండా ఉండాలి.మధ్య తరహా పెట్టుబడి రూ. 5 కోట్లకు మించకుండా, టర్నోవర్ రూ. 10 కోట్లకు మించకుండా ఉండాలి అని పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకునే వారు యం ఎస్ యం ఈ ద్వారా రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేయాలి. దరఖాస్తు చేయడానికి మీ వ్యాపారం వివరాలు, పెట్టుబడి మరియు





టర్నోవర్ వంటి సమాచారం అవసరం. యంయస్‌యంఇ రిజిస్ట్రేషన్ ద్వారా అనేక ప్రయోజనాలు లభిస్తాయి, ఉదాహరణకు రుణాలు, సహాయ కార్యక్రమాలు యంయస్‌యంఇలకు బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు అందిస్తాయి.

**యంయస్‌యంఇలకు పన్నుల నుండి కొన్ని రాయితీలు లభిస్తాయి.**

యంయస్‌యంఇల ముఖ్య ఉద్దేశం ఉపాధి సృష్టించి నిరుద్యోగ కొరతను లేకుండా చేయటం దేశ ఆర్థిక వృద్ధిని రాష్ట్ర ఆర్థిక వృద్ధిని పెంచటానికి దోహద పడుతుంది అని అన్నారు. ఈ పారిశ్రామిక ఏర్పాటు ద్వారా నియోజకవర్గం లో కొంత మేర నిరుద్యోగ కొరత తీరుతుందని అని అన్నారు. నేషనల్ హైవేని అనుకోని 120 ఎకరాల భూమి ఏపీక్ వారికి కేటాయించారాని, ఇంకా 100 ఎకరాల భూమి ఏపీక్ వారికి కేటాయించటానికి సిద్ధంగా ఉందని, 20 ఎకరాలకు 7 కోట్లతో ఈ యం ఎస్ యం ఈ పార్క్ ద్వారా అభివృద్ధికి బీజం వేయటం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమం లో తహసీల్దార్ కే కిషోర్, ఎంపీడీఓ బుర్రి చంద్రశేఖర్, జోనల్ మేనేజర్ మదన్ మోహన్, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సర్పంచ్ శిఖామణి, టిడిపి నాయకులు మలపాటి వెంకట రెడ్డి, కుందురు చిన్నకాసిరెడ్డి, ఒంగోలు టిడిపి పార్లమెంట్ సభ్యులు కంచర్ల కాశయ్య, మాజీ జడ్పిటీసి రావి బాషాపతి రెడ్డి, తర్లుపాడు మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, టిడిపి వాణిజ్య విభాగం సభ్యులు పి.గోపినాథ్, మాజీ ఎంపీపీ పులివేముల ఏసుదాసు, గోసు వెంకటేశ్వర్లుబీసీ సెల్ అధ్యక్షులు గుర్రపుశాల నరసింహ, కలజువ్వలపాడు టిడిపి నాయకులు మేకల నాగార్జున, శ్రీను, నాలి బాలయ్య, కూనపులి మహేష్, రజల్, టిడిపి నాయకులు నంబుల లక్ష్మయ్య, కందుల చిట్టీ బాబు, వెలుగొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు



అద్దంకి, మేజర్‌న్యూస్: శ్రీచక్ర సహిత వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు అద్దంకిలో బుధవారం కన్నుల పండువగా జరిగాయి. పాలకమండలి అధ్యక్ష కార్యని ర్వాహక అధ్యక్షులు ఊటుకూరి రామకోటేశ్వరరావు, చిన్ని శ్రీని వాసరావు నేతృత్వం వహించారు. సుమారు 200 మంది ముత్తయిదువలు గుండ్లకమ్మ నదికి వెళ్లి కళశాలలో నీరు తీసుకొని శరభలు పలుకుతూ, భాజ, భజంత్రీలు, మంగళ వాయిద్యాల నడుమ భక్తులు ఆలయానికి చేరుకున్నారు. గాంధీబొమ్మ కూడలి వద్ద మండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు కూరపాటి రామకోటేశ్వరరావు నేతృత్వంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. గుండ్లకమ్మ నీటితో అభిషేకం నిర్వహించిన అనంతరం అమ్మవారికి బంగారపు చీరతో ప్రత్యేక అలంకరణ చేశారు. హెూమం, పూర్ణాహుతి నిర్వహించిన అనంతరం సాయంత్రం లక్ష మల్లెపూలతో అర్చన, కుంకుమ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి అరవపల్లి హనుమంతరావు, కోశాధికారి నేరెళ్ల శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శి పోకూరి వెంకటశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## భువన్ రిభుకు మెడల్ ఆఫ్ ఆనర్ అవార్డు



బాపట్ల మేజర్ న్యూస్: ప్రముఖ బాలల హక్కుల న్యాయవాది జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జెఆర్‌సి) వ్యవస్థాపకులు భువన్ రిభుకు వరల్డ్ లా కాంగ్రెస్ సమావేశంలో వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ ప్రతిష్టాత్మక మెడల్ ఆఫ్ ఆనర్ అవార్డును ప్రధానం చేసింది.ఈ గౌరవాన్ని అందుకున్న మొదటి భారతీయ న్యాయవాది ఆయనే. బాలల హక్కుల పరిరక్షణ కోసం జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సహకారంతో సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ ( సిఫార్డ్) బాపట్ల జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తుంది. 2030 కల్లా భారతదేశంలో బాల్య వివాహాలను అంతమొందించేందుకు ఈ సంస్థ కృషి చేస్తుంది. 1963 లో స్థాపించబడిన వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ ప్రముఖ న్యాయవాదుల పురాతన సంస్థ. ఈ సంస్థ గతంలో విన్స్టన్ చర్చిల్, నెల్సన్ మండేలా,స్పెయిన్ రాజు ఫిలిప్ తిమోతి,క్యారీ కెనడీ లాంటి ప్రముఖులను గౌరవించింది. అలాంటి సంస్థ నుండి జె ఆర్ సి వ్యవస్థాపకులు భువన్ రిభు అంతర్జాతీయ గౌరవ పురస్కారం అందుకోవటం పట్ల సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ కొమరాబత్తిన రవి ప్రదీప్ హర్షం వ్యక్తం చేశారు.ఈ గౌరవం ఒక్క భువన్ జీ కి మాత్రమే కాదని, దేశంలో బాలల హక్కుల కోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి చెందుతుందని,బాపట్ల జిల్లాను బాల్యవివాహ రహిత, బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిది ద్దుటలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ బడుగు కిషోర్,సంస్థ ప్రతిని ధులు నాగరాజు,రామకృష్ణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు అందించటమే లక్ష్యం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉదయం రాష్ట్ర వ్యాప్తంగా రైస్ కార్డు సేవలను ప్రారంభించగా, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గిద్దలూరు మండలం, సంజీవరా యునిపేట గ్రామ సచివాలయంలో ఏపీ ఆన్లైన్ పోర్టల్ లో రైస్ కార్డు సేవలకు సంబందించిన వెబ్ సైట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా అర్హులైన పేదలకు రైస్ కార్డులు అందచేయటంలో గత పాలకులు నిర్లక్ష్యం వహించారన్నారు. రాష్ట్రంలోని అర్హులైన పేదలకు సంక్షేమం అందించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం రైస్ కార్డు సేవలను నేడు ప్రారంభించడం జరిగిందని, ఈ సేవల ద్వారా కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవ చ్చునని, రేషన్ కార్డులో కొత్త సభ్యుడిని చేర్చుకొవచ్చునని, రేషన్ కార్డులోని సభ్యులను విభజన చేసుకోవచ్చునని, రేషన్ కార్డులో సభ్యులను తొలగించుకోవచ్చునని, చిరునామా మార్పు, ఆధార్ సీడింగ్ వంటి సేవలను ప్రారంభించటం జరిగిందని, ప్రజలంతా ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా సచివాలయ సిబ్బంది రేషన్ కార్డు సేవలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వచ్చే విధంగా కృషి చేయాలని, రేషన్ కార్డు సేవలకు సంబందించిన ప్రతి విషయంలో ప్రజలకు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాయబ్ రసూల్, ఎన్ఫోర్స్మెంట్ డీటి రామనారాయణ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, మండల నాయకులు నంది శ్రీను, సర్పంచులు, మాజీ సర్పంచులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మినీ ఇండోర్ స్టేడియం ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కొత్తపల్లె రోడ్డులో దూదేకుల సిద్దయ్య నూతనంగా ఏర్పాటు చేసిన మినీ ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు. మినీ స్టేడియం ప్రాంగణంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి క్రికెట్ ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డిని కలసిన కదిరి




కనిగిరి, మేజర్‌న్యూస్: తాడేపల్లిలోని వైయస్సార్సీపి కేంద్ర కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన బుధవారం వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్లు, పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం వైసీపి పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు హాజరయ్యారు. ఈ సందర్భంగా తనను విశాఖపట్నం పార్లమెంటు పరిశీలకులుగా నియమించి నందుకు జగన్మోహన్ రెడ్డిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో వైఎస్సా ర్‌సీపి బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై జగన్మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేసినట్లు కదిరి బాబురావు తెలిపారు.

# ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై అవగాహన



తాళ్లూరు, మేజర్‌న్యూస్: ప్రతి ఇంట ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంతో ఆర్థిక స్వావలంబన వెలుగులు నిండాలని, పథకాన్ని సద్విని యోగం చేసుకుని భావితరాలకు ఆరోగ్య కర పర్యావరణాన్ని వారసత్వ సంపదగా అందిద్దామని. దర్శి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. శ్రీనివాసులు పిలుపుని చ్చారు. బుధవారం తూర్పు గంగవరం గ్రామంలోని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గ్రామస్తులకు పీఎం సూర్య ఘర్ పథకంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ పథకం కింద రూ.2లక్షల విలువైన 3 కిలోవాట్ల సోలార్ ప్యానెల'ను రూ.78 వేల సబ్సిడీ రాయితీతో ఇంటి పైకప్పు పై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. 1 కిలోవాట్‌కి రూ.30 వేలు, 2 కిలోవాట్లకి రూ.60 వేలు, 3 కిలోవాట్లకి, ఆ పైన రూ. 78 వేలు సబ్సిడీ రాయితీ వస్తుందన్నారు. ఈ పథకంలో తక్కువ వడ్డీతో బ్యాంకు ఋణంగా పొందవచ్చ న్నారు. ఐదారేళ్లలోనే పెట్టిన పెట్టుబడి తిరిగి వస్తుందని, 25 ఏళ్ల పాటు ఉచితంగా విద్యుత్ పొందవచ్చని తెలి పారు. సబ్ ఇంజనీర్ ఇమ్మానియేలు ఎల్ఐ కాంతారావు, లైన్ మాన్ నారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రసవత్తరంగా క్రికెట్ పోటీలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: వెరియంట్ రియల్ట్ అండ్ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆడుసుమల్లి కిషోర్ ఆధ్వర్యంలో ముండ్లమూరులో ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ఐదో రోజు క్రికెట్ పోటీలు బుధవారం రసవత్రంగా కొనసాగాయి ప్రస్తుతానికి 80 జట్లు రిజిస్టర్ చేసుకున్నాయని తెలిపారు. క్రీడాకారులకు భోజన వసతి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఇతర వివరాలకు 8919875045 నెంబర్ సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

## భైరవకోనలో డ్వామా పిడి పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో బుధవారం జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జోసెఫ్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీకాలభైరవేశ్వరస్వామి శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు శ్రీనగరే శ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి, దేవస్థానం నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు సూచనల మేరకు దేవస్థానం అర్చకులు పిడీ జోసెఫ్ కుమార్‌ను దేవస్థానం పట్టువస్త్రాలు పూలమాలతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడీ జోసెఫ్ కుమార్, ఏపీఓ శ్రీనివాసనాయక్, ఉపాధి సిబ్బంది, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# కోవిలంపాడు టిడిపి కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు పంచాయతీ టిడిపి గ్రామకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా సీనియర్ నాయకులు అయిన అధ్యక్షుడు అమడసాని బాలకేశవరెడ్డి, బూత్ కన్వీనర్ షేక్ బడేనాయబ్ రసూల్, కమిటీ ప్రతినిధులకు మండల నాయకులు అభిమానులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కోవిలంపాడు పంచాయతీ టిడిపి అధ్యక్షుడుగా అమడసాని బాలకేశవరెడ్డి, ఉపాధ్యక్షుడు రుసుంఖాజావలి, ప్రధానకార్యదర్శిగా కాలువపాలేం,బూత్ కన్వీనర్లుగా షేక్ బడే నాయబ్ రసూల్, కాశీనాథ్, టి.తాయారమ్మ, కోకన్వీనర్లుగా నన్నసాని రమేష్, సిహెచ్ బాలకాశయ్య, కొట్టే శ్రీను, ఇతర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య మాట్లాడుతూ గ్రామకమిటీ కార్యవర్గం ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అదేవిధంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రజలకు వివరించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచేలా కృషిచేయాలని అదేవిధంగా గ్రామపంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉండి సమన్వయంగా పని చేయాలని తెలిపి నూతన గ్రామకమిటీకి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, నాయకులు యన్.సి.మాలకొండయ్య, బొబ్బూరి రమేష్, ఏ.రామకృష్ణం రాజు, బత్తుల వెంకటాద్రి, మాజీసర్పంచ్ నన్నసాని యయ్యాద్రి, తవ్వా తిరపతయ్య, డి.మోహనరెడ్డి, పి.నారాయణరావు,షేక్ నాయబ్ రసూల్, టి.కోటయ్య, కాలువ నరసయ్య, మోషే, సుబ్బయ్య, గంగయ్య, గురవయ్య, ప్రభాకర్, తిరపతయ్య, సూరి, పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక అంబేద్కర్ నగర్లో బుధవారం రంపతోటి శ్రీనివాసరావు కుమారుడు అభినవ్, కోడలు వైష్ణవిల కుమార్తె బారసాల వేడుకల్లో చిన్నారిని సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు, సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు ఎన్.మాధవి లత, గ్రామ టిడిపి అధ్యక్షులు బొడ్డు శంకర్ బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్ధన్, టిడిపి నాయకులు రావులపల్లి సురేష్ బాబు, కుంచాల ఆంజనేయులు, చిన్నారి కుటుంబీకులు రంపతోటి శ్రీనివాసరావు, వెంకట్రావు తదితరులు చిన్నారిని ఆశీర్వదించారు.


## బ్రహ్మం గారి ఆరాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే





చీమకుర్తి,మేజర్‌న్యూస్: మండలంలోని పల్లామల్లిలో బుధవారం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవంలో సంతనూతల పాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని ఎన్టీఆర్ బీసీ కాలనిలో 3పేస్ ట్రాన్సఫార్మర్స్‌ను ఎమ్మెల్యే. బి. ఎన్. విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ డి.ఇ.ఇ. ఆర్.మోహన్‌రావు, టీడీపీ నాయకులు వజ్జ సుబ్బారావు, అన్నంనేని రాఘ వయ్య, కరిచేటి వెంకటేశ్వర్లు, వేల్పూల శ్రీనివాసరావు, కూనంనేని లోకేష్, యడ్లపల్లి రామబ్రహ్మం, మన్నం శేషయ్య, సుబ్బారావు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో టిడిపి నేతల పూజలు



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని విరాట్ నగర్ కాలనీలో వెలసి ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో టిడిపి నేతలు పూజలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు నొస్సం నాగేంద్ర చారి ఆధ్వ ర్యంలో బుధవారం ఆలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవ కార్యక్రమం జరిగింది. టిడిపి నేతలు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, పట్టణ మాజీ సర్పంచ్ డివి మనోహర్,మోపాడు ప్రాజెక్టు వైస్ చైర్మన్ మోరుబోయిన నరసింహరావు యాదవ్, ముండ్లమూరి దొరసానయ్య, పొనుగుపాటి నీలకంఠ చారి, విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణమోహన్ తదితరులు పాల్గొని దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పేదల పక్షపాతి దామోదరం సంజీవయ్య: బీఆర్ గౌస్




ఒంగోలు, మేజర్‌న్యూస్:దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 53వ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ మన్నం ప్రసన్నరాజు అధ్యక్షతన ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్ ముఖ్యఅతిథిగా పాల్గొని దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా, మొదటి దళిత ముఖ్యమంత్రిగా పేద ప్రజల పక్షాన నిలబడి, నిరంతరం బడుగు బలహీన వర్గాల పక్షాన నిలుచుని వారి అభివృద్ధికి కృషి చేశారని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా రెండుసార్లు సేవలు అందించారని, కాంగ్రెస్ పార్టీ దామోదరం సంజీవయ్య ఆశయాలను కొనసా గిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ సుదర్శి రవి, జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా చైర్మన్ టి సుధీర్ వర్మ, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ సుభాన్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను దర్శిలో భక్తులు ఘనంగా నిర్వహించారు. శ్రీ అమ్మవారి ఆల యంలో ప్రధాన అర్చకులు అధ్వర్యంలో పంచామృతాలు, వివిధ సుగంధ ద్రవ్యాలతో అభీషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రకాశం జిల్లా ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కోట హనుమంతరావు అమ్మవారి గుడిలో ఐ.టి.సి కంపెనీ మంగళ దీప్ ఐదు అడుగుల అగరవత్తిని వెలిగించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ఆర్యవైశ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలుపూజలు నిర్వహించారు.

# మన్యం వీరుడు అల్లూరి జీవితం తరతరాలకు స్ఫూర్తి: ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామ రాజు వర్ధంతి సందర్భంగా ఒంగోలు, గుంటూరు రోడ్‌లో గల ఏ వన్ కన్వెన్షన్ హాల్ ఎదురుగా ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ బ్రిటిష్ వారి గుండెల్లో సింహస్వప్నంగా నిలిచిన విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు గారి పోరాటపటిమను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.నాగేశ్వరరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఆర్ఐలు రమణ రెడ్డి, సీతారామిరెడ్డి, ఏఆర్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 332వ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం



పొదిలి, మేజర్‌న్యూస్: శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన మహోత్సవ వేడుకలు బుధ వారం ఘనంగా నిర్వహించారు. స్థానిక విశ్వనాధపురంలోని విరాట్ నగర్, చిన్న బస్టాండ్ సెంటర్లలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే భక్తులు ఆయా ఆలయాల వద్ద స్వామివారిని దర్శిం చుకునేందుకు బారులు తీరారు. భక్తులు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారిని దర్శించుకుని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. స్థానిక చిన్న బస్టాండ్ సెంటర్లోని శివాలయం వద్ద ఉన్న బ్రహ్మంగారి ఆలయం వద్ద మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వ రరావు ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయాలకు వచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినుకొండ శ్యామల మల్లికార్జున ఎన్ నాగేశ్వరరావు కార్పొరేట్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా శేఖర్ అరికట్ల ప్రసాద్ గోల్డ్ షాప్ చంద్ర నాగేశ్వరావు ఈ కోటయ్య భద్రం నారాయణ వీరేంద్ర ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## మట్టి నమూనాలపై అవగాహన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం సచివాలయం నందు జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు హుస్సేన్ ఆధ్వర్యంలో మట్టి నమూనాల ఆధారంగా ఎరువుల వినియోగం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు మాట్లాడుతూ రైతు సేవా కేంద్రం సిబ్బంది అన్ని రైతు సేవా కేంద్రం పరిధిలోని గ్రామాలలో మట్టి నమూనాలు సేకరిస్తున్నారని, సేకరణలో భాగంగా రైతులు సిబ్బందికి సహకరించాలని కోరారు. మట్టి నమూనాల సేకరణలో రైతులు పాటించాల్సిన మెళుకువలను గురించి తెలిపారు. మట్టి నమూనాల ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగించాలని కోరారు. చౌడు భూముల పునరుద్ధరణ కొరకు పచ్చిరొట్ట పైర్లు ప్రధాన పాత్ర పోషిస్తాయని వివరించారు. కారు చౌడు ఉన్న నెలల్లో జిప్సం వినియోగం గురించి తెలిపారు.బాపట్ల సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మి మాట్లాడుతూ నెలల్లో సేంద్రీయ కర్బనము పెరగడానికి పచ్చి రొట్ట పైరు వేసి కలియదున్నాలని సూచించారు. తఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుమంత్ కుమార్, విస్తరణ అధికారి భాగ్యలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకులు భ్రమరాంబదేవి, రైతులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని కాకాని పాలెం లో గల శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం వద్ద వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 332 ఆరాధన మహోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం ఏడు గంటల నుండి స్వామివారికి అభిషేకము, ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తదుపరి స్వామి వారి తీర్థప్రసాదాలు పంపిణీ చేయడం అయినది. 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ పార్టీ క్లస్టర్ ఇంచార్జి. కాకాని అశోక్. పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు పూర్ణచంద్రరావు పాల్గొని అన్నదానం ప్రారంభించారు. దేవస్థాన అభివృద్ధి కమిటీ సభ్యులు చెన్నుపల్లి శ్రీనివాసచారి, పొన్న పల్లి బ్రహ్మానందం,ఉలవలపూడి రవికుమార్, చెన్నుపల్లి కోటిలింగాచారి, జాగర్లమూడి శ్రీనివాసరావు, మిద్ద బోయన ఆంజనేయరాజు. అనంత సుబ్బారావు. ఆళ్లగడ్డ వీర సుందరా చారి, కొండముది రమేష్, అద్దంకి బ్రహ్మయ్య, సోడా పూర్ణ,దామా హనుమంతరావు, మానికొండ నాగరాజు, పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకంపై అవగాహన



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చల్లారెడ్డిపాలెం-2 రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులకు మండల వ్యవసాయ అధికారి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'అన్నదాత సుఖీభవ' పథకం లబ్దిదారుల గుర్తింపునకు వెబ్‌ల్యాండ్ డేటా గ్రామ వ్యవసాయ సహాయకుల లాగిన్‌కు ఇవ్వడం జరిగింది కాబట్టీ, విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్లు ప్రతి గ్రామంలో రైతుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన లబ్దిదారులను గుర్తించాలని, ఆధార్ మిస్ మ్యాచ్ వున్న రైతుల వివరాలు ఎమ్మార్వో లాగిన్‌లో సరైనా ఆధార్ ఎంటర్ చేయించుకోని ప్రతి ఒక్కరు లబ్దిదారులు కావడానికి రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. అదే విధంగా ప్రతి రైతు తప్పనిసరిగా ప్రతీ పంటను ప్రతి సీజన్‌లోను ఈ-పంట నమోదు చేయించుకోవాలని, భూసార పరీక్షలు చేయించుకోని సాయిల్ హెల్త్ కార్డు పొందాలని, పీఎం కిసాన్ కోసం కొత్తగా నమోదు చేయించుకోవాలనుకునే రైతులు ప్రస్తుతం నమోదు చేయించుకొని పీఎం కిసాన్ పదకానికి లబ్దిదారులు అయ్యే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని ఏవో కాశీ విశ్వనాథ్ గ్రామ వ్యవసాయ సహాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# కనుల పండువగా శ్రీ వాసవీమాత దివ్య రథోత్సవం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకి జగన్మాత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా మూడు రోజులుగా జరిగాయి. బుధవారం ఉదయం 8 గంటలకు వాసవి అమ్మవారి దివ్య రథ నిర్మాణ దాతల గోత్రనామాలతో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహిం చారు. ఉదయం గం 10 లకు అమ్మవారికి మహిళల చే సామూహిక కుంకుమార్చన పూజ నిర్వహించారు. పూజా సామాగ్రిని ఆత్మూరి సతీష్ కుమార్-విజయలక్ష్మి దంపతులు సమకూర్చారు. మధ్యాహ్నం గం12 లకు మంత్రపుష్పం నిర్వహిం చారు. అమ్మవారి జయంతి ఉత్సవాలలో భాగంగా ముఖ్యఘట్టమైన దివ్య రథోత్సవం బుధవారం కనుల పండువ గా నిర్వహించారు. రథోత్సవానికి ముం దుగా వాస్తు హోమం,బలిహరణ, కూష్మాండబలి, కుంభబలి,పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజలో మానేపల్లి చంద్రశేఖర్,మద్దుల సాయి మోహన్,చెన్నా వెంకట ఉమామహేశ్వరరావు, అద్దేపల్లి శ్రీనివాసరావు, చెన్నా వెంకటేశ్వరరావు దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ధూళి పూడికి చెందిన బ్రహ్మశ్రీ జానపాటి లీలా వేణు గోపాల శర్మ పర్యవేక్షణలో దేవస్థాన అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో అద్దేపల్లి-భట్టిప్రోలు ఆర్యవైశ్య యువజన సంఘాలు, మహిళా సంఘాలు రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ రథోత్సవంలో మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,మోకులు చేతబట్టి రథాన్ని లాగారు. ఆర్యవైశ్య సంఘీలు మద్దుల నారాయణ తమ్మన రమేష్ బాబు మద్దుల చంద్ర కిషోర్,కూరాళ్ల రవికుమార్,ఆలపాటి ఉపేంద్ర, మెంటా సాంబశివరావు,బూర్లె సుబ్బా రావు,కోట వెంకట నాగరాజన్,తమ్మన సుబ్బారావు, మద్దుల గోవిందరాజులు మరియు ఆర్యవైశ్య ప్రముఖులు,దేవస్థాన కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య మహిళా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. పురవీధులలో ఊరేగింపుగా వెళుతున్న శ్రీ వాసవి మాత రథం వద్దకు మహిళలు,భక్తులు విచ్చేసి అమ్మవారికి టెంకాయలు, పూలు,హారతులు ఇచ్చి మొక్కుబడులను తీర్చుకున్నారు. రాత్రి 8 గంటలకు దేవస్థానం ఆవరణలో అమ్మవారి అన్న సమారాధన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.

## పాడి రైతులకి కూటమి ప్రభుత్వం చేయూత



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పాడిరైతుల సంక్షేమానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ అన్నారు. బుధవారం ఉదయం గిద్దలూరు మండలం, సంజీవరాయుని పేట గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పశువుల దాణా పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని, వేసవి కాలంలో పాల ఉత్పత్తులు తగ్గకూడదనే ఉద్దేశంతో, పాడి పశు వులకు అవసరమైన దాణా ను 50% సబ్సిడీతో పాడి రైతులకు ప్రభుత్వం అందచేయటం జరుగుతుందని, ప్రతి గ్రామంలో పాడి రైతులు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ వెటర్నరి అసిస్టెంట్ సర్జన్ డా.శ్రావణ్, ఏడీ యోగానంద్, ఏవో భాస్కర్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నాయబ్ రసూల్, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ ముచ్చు కుంట్ల రామసుబ్బయ్య, నంది శ్రీను, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, మండల నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వాముల ఆరాధన మహోత్సవం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పందిళ్ళపల్లి గ్రామంలోని పాతూరులో వేంచేసి ఉన్న బ్రహ్మంగారి మఠము నందు అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం 5:30 గంటలకు అఖండ దీపారాధన అనంతరం స్వామివారికి అమ్మవారికి విశేష అభిషేకములు పుష్పార్చన తదితర పూజా కార్యక్రమాలు పోలకం చంద్రశేఖర్ నాగమల్లేశ్వరి దంపతులచే అత్యంత వైభవంగా జరుపబడినది. ఈ సందర్భంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి భజన సమాజం వారి ఆధ్వర్యంలో భజన నేర్పిన రంగనాయకమ్మ, ఖాదర్ మస్తాన్ ఆశ్రమ గురువు సుబ్బారావుకు సన్మానం జరిగినది. అనంతరం అభయాంజనేయ స్వామి భజన సమాజంచే భజన కాలక్షేపం, శ్రీ ఖాదర్ మస్తాన్ స్వామి కోలాట సమాజంచే కోలాట భజన, అన్నదాన సంతర్పణ సాయంత్రం 6 గంటలకు దీపోత్సవం రాత్రి 7 గంటలకు శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి వారి నగరోత్సవం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి




దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని దొనకొండలోని శ్రీ పట్టాభి రాములు వారి దేవస్థానం నందు బుధవారం వాసవి కన్యక పరమేశ్వరిఅమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పూజారి మణి బాబు శర్మ అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేసి అందంగా అలంకరించారు. మహిళలచే కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని విధుల్లో ఊరేగింపు చేశారు. భక్తిశ్రద్ధలతో పొంగలు వండి నైవేద్యంగా పెట్టి కొబ్బరికాయలు కొట్టి మ్రొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమం దొనకొండ మండల ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ధ్యక్షులు కాళ్ళ హనుమంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొనకొండ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పరుచూరి రమేష్, మండల ఆర్యవైశ్యసంఘం సెక్రటరీ శివశంకర్, మండలంలోని ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.



## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన రథోత్సవం సందర్భముగా బుధవారం వాసవి క్లబ్ భట్టిప్రోలు,వాసవి క్లబ్ కుబేర వనిత భట్టిప్రోలు వారిచే మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగినది. మజ్జిగ స్పాన్సర్ దాత గృహలక్ష్మి కన్స్ట్రక్షన్స్ అధినేత మాటూరు రామ కృష్ణ ఉమాశంకర్. ఈ కార్యక్రమం లో ఐపిసి తూనుగుంట్ల శ్రీధర్,ఐపిసి సూపర్ స్టార్ కేసీజీ నంబూరు నాగభూష ణరావు, సిల్వర్ స్టార్ కే సి జి బొలి శెట్టి శ్రీనివాసరావు, మద్దుల వెంకట రాజారాం,మద్దుల మహా వెంకటేశ్వరరావు, చందలూరు శివప్రసాదరావు,చెన్నా రామాంజనేయులు, ఆత్మూరి సత్య వెంకట సుబ్బారావు.జోన్ చైర్మన్ బూర్లె సుబ్బారావు వాసవి క్లబ్ భట్టిప్రోలు ప్రెసిడెంట్ బూర్లె వెంకట చంద్రశేఖర రావు సెక్రటరీ కొత్త నాగ వెంకట రవి తేజ ట్రెజరర్ వీడేలా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరణ ప్రారంభం: తహసీల్దార్



అద్దంకి, మేజర్‌న్యూస్: నూతన రేషన్ కార్డు కోసం ధరఖాస్తుల్ని సంబంధిత సచివాలయాల్లో అందించాలని తహసీల్దార్ జీ శ్రీచరణ్ తెలిపారు. మొత్తం ఏడు రకాల దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. నూతన రేషన్ కార్డులు, కార్డుల విభజన, మృతుల తొలగింపు, చేర్పు, మాతన వ్యక్తులు మార్పు, కార్డు అప్పగించడం వంటి వాటిని దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలో 1123 దుకాణాలుండగా 294 ఎండీయూ ఆపరే టర్లు 4,76,553 మంది కార్డుదారులకు సరుకులు అంది స్తున్నారని తెలిపారు. అద్దంకి మండలంలో మొత్తం 219 దుకాణాలకు గాను 55 మంది ఎండీయూ ఆపరేటర్లు, 91,197 మంది కార్డుదారులు ఉన్నట్లు తహసీల్దార్ వెల్లడించారు.

## మన్యం వీరుడు అల్లూరికి నివాళులు




కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో శ్రీ అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, ఈఓపిఆర్‌డి ఐనంపూడి శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఏ ఈ రమేష్, సూపర్టెండెంట్ రజని,యాజలి కార్యదర్శి వీరాస్వామి రెడ్డి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# ఘనంగా బ్రహ్మం గారి ఆరాధన

**అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన తహసీల్దార్ శ్రవణ్‌కుమార్**

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని త్రిపుర సుందరిపురం గ్రామంలో బ్రహ్మం గారి ఆరాధనను భక్తులు ఘనంగా నిర్వహించారు. శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవ సందర్భంగా ఆలయంలో భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. బ్రహ్మం గారి దేవాలయంలో తహసీల్దార్ శ్రవణ్‌కుమార్, ఆర్ఐ పరిటాల శ్రీనివాసరావు,



బొద్దికూరపాడు ఎ.పి.జి.బి మేనేజర్ నారాయణ టిడిపి నాయకులు విసి రెడ్డి, అంబటి గోవిందరెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంను తహసీల్దార్ శ్రవణ్ కుమార్, ఆర్ఐ శ్రీనివాసరావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆరాధన సందర్భంగా దేవాలయంలో వివిధ రకాల పూలతో శోభాయమానంగా అలకరించారు. దేవాలయం వద్ద నిర్వాహకులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

# ఉపాధి పనులు పరిశీలించిన డ్వామా పిడి జోసెఫ్‌కుమార్





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆనికాళ్లపల్లె, నల్లమడుగుల పంచాయితీలలో చేపడుతున్న ఉపాధి పనులను బుధవారం డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జోసెఫ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలు చేస్తున్న మట్టి తవ్వకాలు ఊట కుంటల నిర్మాణం పనులు అదేవిధంగా ఇటీవల నిర్మించిన పశువుల నీటితొట్టెల నాణ్యత పరిమాణం పరిశీలించారు. అనంతరం పిడీ కూలీలతో మాట్లాడుతూ పనికి తగిన వేతనం పనిచేయాలని ప్రభుత్వ నిర్దేశించిన కొలతల ప్రకారం కూలీలు పనిచేసి వేతనం పొందాలని కూలీలకు తెలిపారు. అనంతరం రికార్డులు పరిశీలించి కూలీల హాజరు మస్టర్లు పరిశీలించి అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ పనికల్పించాలని అవినీతి అక్రమాలకు ఉపాధిసిబ్బంది పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని అదేవిధంగా బోగస్ మస్టర్లు లేకుండా చూసుకోవాలని ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనిచేయించాలని నీటి నిల్వ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ జాబ్ కార్డులు మంజూరు చేయించి పని కల్పించాలని పనులు చేపడుతున్న ప్రాంతంలో కూలీలకు అవసరమైన తాగునీరు, ఇతర వసతులు కల్పించాలని ఉపాధి సిబ్బంది బాధ్యతగా పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని అధిగమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిడీ జోసెఫ్ కుమార్, ఏపీఓ శ్రీనివాసనాయక్, ఉపాధి క్షేత్రసిబ్బంది షేక్ ఖాజావలి, రాజేష్, ఉపాధి సిబ్బంది ఉన్నారు.

## 14న కె.వి.పాలెంలో వైఎస్ఆర్ పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభకు ఏర్పాట్లు



చీమకుర్తి, మేజర్‌న్యూస్:మండలంలోని కూనంనేని వారిపాలెం(కె.వి.పాలెం) గ్రామంలో 14వతేదీ జరగబోవు శ్రీ ప్రసన్నాంజనేయస్వామి తిరుణాల సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభ ఏర్పాటు కొరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహించారు. అనంతరం ప్రభ ఏర్పాటు చేస్తున్నటువంటి స్థలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగుంట్ల వసంతరావు, ఎర్రగుంట్ల మోహన్, వేముల బాలకృష్ణ, నల్లూరి నారాయణ, గోరంట్ల రామకృష్ణ, గోరంట్ల, శ్రీనివాసరావు, పారాబత్తెన పేరయ్య, వేమా ఎలమందయ్య, వేమ సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ సలహా దారులు, ఆదాయ పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ బొడ్డు వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అంబేద్కర్ నగర్‌లో బోరు బాబుకి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ ప్రజల నీటి కష్టాలను గుర్తించి, అంబేద్కర్ నగర్ ప్రజలతో చర్చించి అనువైన ప్రదేశంలో నీటి అవసరానికి అందుబాటులో ఉండేలా బోరు బావికి భూమిపూజ నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలు నిమిత్తం అవసరమైన చోట బోరు బావులు నిర్మిస్తామని వెంకటేశ్వర తెలిపారు. వార్డు సభ్యులు ఎన్.హరిబాబు,



వి.వెంకటశేషమ్మ, స్థానికులు యారమాల కోటయ్య, నిరంజన్, డి.విమలేశ్వ రరావు, సీనియర్ పాత్రికేయులు కసుకుర్తి రామలింగం, స్ఫూర్తి ప్రతినిధులు దుగ్గిరాల సునీల్, నత్తల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక చేయూత అందించిన వెలుగు కాశీరావు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు ఎస్సి కాలనీలో నిన్న రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షానికి పులుకూరి యోహాను రేకుల ఇల్లు ఈదురు గాలి ప్రభావానికి లేచిపోవడంతో నిస్సహాయ స్థితిలో ఉన్న వారి కుటుంబ విషయాన్నీ కాలనీ వాసులు తర్లుపాడు మండల జనసేన నాయకులు వెలుగు కాశీరావు దృష్టికి తీసుకు రాగ వెంటనే స్పందించి వారికి రేకులు బిగించి అదనంగా 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పులుకూరి ఆదాము కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొండెబోయిన సునీల్, గంజరపల్లి మహేష్, గుంటు మోషే, షేక్ కరీముల్లా, గడ్డం బాలరాజు, వన్నెబోయిన వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు జాన్ బనియన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి చెంచు గిరిజనుల హక్కులను కాపాడుకుందాం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల మండలంలోని నందిగూడెం పరిధిలో ఎర్రకురవ టి.యు.సి.ఐ కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మన్నెం వీరుడు, ఆదివాసి గిరిజనుల ముద్దుబిడ్డ స్వతంత్ర సమర యోధుడు విప్లవ వీరుడు కామ్రేడ్ అల్లూరి సీతా రామరాజు 101వ వర్ధంతి సందర్భంగా టియుసిఐ కొమరం భీమ్ గిరిజన సంఘం గౌరవాధ్యక్షులు వై.ఆశీర్వాదం విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల లేసి నివాళు



లర్పించారు. కొమరం గిరిజన సంఘం గౌరవాధ్యక్షులు వై.ఆశీర్వాదం మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రం కోసంఅడవి సంపద ఆదివాసి చెంచు గిరిజనుల దక్కాలని ఫారెస్ట్ అడవి భూములను ఆదివాసి చెంచు గిరిజనులకు వేలాది భూములు అల్లూరి నాయకత్వంలో భూములు పంచాలని, అడవి సంపదపై ఆదివాసి చెంచు గిరిజనులకు హక్కులు కల్పించాలని పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం దోర్నాల మండల కార్య దర్శి కుడుముల వెంకటేశం, వీరయ్య, దేవయ్య, గురవయ్య, వీరమ్మ, పోతమ్మ, పి.కిరణ్, పి.గాబ్రిల్, నాగన్న, చెంచు గిరిజనులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టు శిక్షణ తరగతులు ప్రారంభం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఒంగోలు వారి ఆదేశాలు సంబంధించి మహిళలకు పుట్టి శిక్షణ తరగతులు స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం వెలుగు ఏపిఎం జయరాజ్ ఆధ్వర్యంలో చేపట్టారు కుట్టు శిక్షణ ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు వెలుగు ఏటీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పి.రవీంద్రబాబు, డి.సుబ్బారెడ్డి, ఎన్.సోమయ్య పాల్గొన్నారు

## శిక్షణలతో చిన్నారుల ఆలోచన శక్తి పెరుగుదల గ్రంథపాలకురాలు దానమ్మ



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల వేసవి శిక్షణ తరగతులతో చిన్నారుల్లో ఆలోచన శక్తి పెరుగుతుందని గ్రంథ పాలకురాలు దానమ్మ అన్నారు. చీరాల శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా బుధవారం విద్యార్థులతో నీతి కథలు చదివించి వారిచేత కథ చెప్పించడం జరిగింది. అనంతరం ఇంగ్లీష్ సబ్జెక్టులోని గ్రామర్‌పై మాస్టర్ కమల్ బాబు శిక్షణ అందజేశారు. చివరగా పిల్లల మానసిక ఆనందం కోసం లెమన్ అండ్ స్పూన్‌తో పాటు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో శిక్షకులు, గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రం కొనకనమిట్ల, గనివానిపాడు, మునగపాడు, పెదారికట్ల, చినమనగుండం గ్రామాలలో బుధవారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆయా గ్రామాలలోని ఆలయాలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.కొనకనమిట్ల, గనివానిపాడు గ్రామాలలో ని బ్రహ్మంగారి ఆలయాలలో మహిళలు పొంగళ్ళు పెట్టుకొని మొక్కులు తీర్చుకున్నారు. గని వానిపాడు లో పాలూరి కాశయ్య కుమారుడు రవి ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## రాజుపాలెంలో చలివేంద్రం ప్రారంభం

కొత్తపట్నం, మేయర్‌న్యూస్: మండల పరిధిలోని రాజుపాలెం గ్రామంలో వైఎస్ ఆర్సిపి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ నందు చలివేంద్రాన్ని ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, ఈతముక్కల ఎంపిటిసి రవీంద్రా రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు గొల్ల కృపారావు, యూత్ ప్రెసిడెంట్ ద్వారం హేమంత్ రెడ్డి, గ్రామ నాయకులు కొండూరి గోవింద్, సామంతుల



చంద్రశేఖర్ రెడ్డి, కొల్లూరి సంజీవరావు, గ్రామ వార్డు నెంబర్లు షేక్ జిలాని, ఎం నాంచార్లు నాయకులు కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## ‘ఆపరేషన్ సింధూర్’ విజయవంతంపై హర్షం

### జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా కేంద్రం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులకు సరైన బదులిచ్చిందని జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ అన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతంపై బుధవారం పత్రికా ప్రకటన ద్వారా హర్షం వ్యక్తం చేశారు. భారతదేశం జోలివస్తే ఏం జరుగుతుందో ధీటుగా బదులు ఇచ్చిందన్నారు. మళ్లీ ఉగ్రదాడులు జరగకుండా పాకిస్తాన్‌కు కఠినమైన గుణపాఠం చెప్పారన్నారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలతో పాటు వారి మౌలిక సదుపాయాలను పూర్తిగా నాశనం చేయాలని పేర్కొన్నారు. ఇండియన్ ఆర్మీకి సెల్యూట్ చేస్తున్నట్లు ఈ సందర్భంగా షేక్ రియాజ్ అన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేకంగా ప్రశంసిస్తూ భవిష్యత్తులో కూడా పాకిస్తాన్‌కి గుర్తిండిపోయేలా గుణపాఠం చెప్పేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.





## పొగాకు రైతులను ఆదుకుంటాం

### గిట్టుబాటు ధర కల్పించేలా ప్రత్యేక చొరవ తీసుకుంటాం

### పొగాకు-2 వేలం కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్ విజయ్‌కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్: పొగాకు రైతులను ప్రభుత్వం అన్నీ విధాలుగా ఆదుకుంటుందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. బుధవారం త్రోవగుంట వద్ద పొగాకు -2 వేలం కేంద్రాన్ని ఎస్ఎన్‌పాడు శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్, రైతు సంఘ నేతలతో కలిసి సందర్శించారు. పొగాకు బేళ్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది పొగాకు రైతులకు లాభాలు రావడంతో ఈ ఏడాది అదనంగా పొగాకు పంటను సాగు చేశారని పేర్కొన్నారు. సాగు ఖర్చులు పెరగడంతో ఈ ఏడాది పంటకు సరిపడ గిట్టుబాటు ధర రాలేదన్నారు. దీంతో రైతులు నష్టపోయే పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. పొగాకు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో ఈనెల 12వ తేదీన జరిగే డిఆర్‌సి మీటింగ్‌లో పొగాకు రైతుల సమస్యలను తెలియజేస్తామని అన్నారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా అన్నీ విధాల ప్రయత్నాలు చేస్తామని దామచర్ల భరోసాను ఇచ్చారు. దామచర్ల వెంట పొగాకు బోర్డు బృందం, రైతు నాయకులు, టిడిపి నాయకులు ఉన్నారు.

## 30మంది చిన్నారులకు ఉచితంగా శస్త్రచికిత్సలు

### పిన్నమనేని సిద్దార్ధ వైద్య కళాశాల స్మైల్ ట్రైన్ ఫౌండేషన్ సహకారంతో వైద్యం

### జీజీహెచ్‌లో స్క్రీనింగ్ క్యాంపెయిన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం కింద పిల్లలకు ఏ చికిత్స అయినా ఉచితంగా చేయడం జరుగుతుందని, ప్రజలు ఈ సదుపాయంను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుదవారం జీజీహెచ్లోని జిల్లా బాల భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన హ్యాండ్ పోర్టబుల్ ఎక్స్ రే యూనిట్‌ను పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల స్మైల్ ట్రైన్ ఫౌండేషన్ వారి సహకారంతో నిర్వహిస్తున్న గ్రహణ మొర్రి, పెదవి చీలిక, అంగటి చీలిక టెస్ట్ స్క్రీనింగ్ క్యాంపెయిన్‌ను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రహణ మొర్రి, పెదవి చీలిక, అంగటి చీలిక కలిగిన పిల్లల తల్లిదండ్రులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రహణ మొర్రి, పెదవి చీలిక అంగటి చీలిక శస్త్ర చికిత్స విధానంను, అయ్యే ఖర్చును సంబంధిత వైద్యులు, జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అనంతరం హ్యాండ్ పోర్టబుల్ ఎక్స్ రే యూనిట్ పని విధానంను జిల్లా కలెక్టర్ పరిశీలన చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఒక్కో శస్త్రచికిత్సకు సుమారు రూ. 50వేల రూపాయలు దాకా ఖర్చు అవుతుందని, ఒక్కొక్కరికి మూడు శస్త్రచికిత్సలు చేయాల్సి ఉండగా మొత్తం లక్షన్నర నుండి రెండు లక్షల వరకు ఖర్చు అవుతుందని, శస్త్ర చికిత్స అనంతరం స్పీచ్ థెరిపి, టీత్ అలైన్మెంట్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రహణ మొర్రి, పెదవి చీలిక మరియు అంగటి చీలిక కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ డెర్మటో సర్జరీ యూనిట్‌ను జిల్లాకలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వరరావు, జిజిహెచ్ సుపరింటెండెంట్ డా జమున, క్లెఫ్ట్ ప్రాజెక్ట్ స్మైల్ ట్రైన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. శ్రీకాంత్, సిద్దార్ధ డెంటల్ కళాశాలకు చెందిన డా. సుధా నాగేశ్వరరావు, జిజిహెచ్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్విస్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్, కిమ్స్ హాస్పిటల్స్ ఒంగోలు వారు మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఒంగోలు మండలం సర్వేరెడ్డి పాలెంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో దాదాపు 200 మంది గ్రామస్థులు వైద్యసేవలు వినియోగించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో షుగర్, బి.పి. గుండె, గ్యాస్ట్రబుల్, ఎముకలు, కీళ్ళు, నరములు, స్త్రీ సంబంధిత, కంటి సంబంధిత పరీక్షలు ఉచితంగా చేశారు. ఇ.సి.జి, షుగర్, బి.పి. పరీక్షలు చేసి అవసరం అయిన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి అన్నారు. ఈ వైద్య శిబిరంలో కిమ్స్‌కి చెందిన డాక్టర్ అశోక్ కుమార్ (గ్యాస్ట్రో), డాక్టర్ లక్ష్మీ శ్వేత (జనరల్ మెడిసిన్), డాక్టర్ ఉదయ్ కుమార్ (ఆర్థో), డాక్టర్ ఆనంద యాదవ్ (కార్డియాలజీ), డాక్టర్ రామాంజనేయులు (జనరల్ మెడిసిన్) తమ సేవలు అందించారు. ఈ కార్యక్రమాన్ని క్విస్ కళాశాల ఎన్ఎస్ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణన్, ఎన్ సీసీ హెడ్ డాక్టర్ వాసుబాబు, ఎన్ఎస్ఎస్ పీవోలు శిరీష, వేణుగోపాల్ పర్యవేక్షించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వృద్ధులకు, నడవలేని వారికి సాయం చేశారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ ఛైర్మన్ పి.సుబ్బారావు, పంచాయతి సెక్రటరీ భాగ్యలక్ష్మీ, స్కూల్ హెడ్ మాస్టర్ రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వేపై తహసీల్దార్ అవగాహన




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నారెడ్డి గ్రామంలో గల సచివాలయంలో రీ సర్వే పై తహసీల్దార్ కేకే కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మొదటిగా గ్రామ పొలిమేర రీ సర్వే చేయడం జరిగిందని రేపటి నుండి గ్రౌండ్ ట్రూథింగ్ చేయడం జరిగితుందని చెన్నారెడ్డిపల్లి గ్రామ ప్రజలు అధికారులకు సహకరించాలని, ఏవైన సమస్యలు ఉంటే ముందుగా తమదృష్టికి తీసు కువస్తే పరిష్కారం చూపుతామని అన్నారు. సచివాలయం భూ నిజనిర్ధారణ నోటీసు బోర్డులో అంటించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీవాణి, విఆర్ఓ శివకాశీ, సర్వేయర్ మస్తాన్‌రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### ‘ఆపరేషన్ సింధూర్’ నేపథ్యంలో ప్రజలు భయబ్రాంతులకు గురికాకుండా చర్యలు చేపట్టాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు ఆదేశం




ఒంగోలు, మేజర్‌న్యూస్ :కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో బుధవారం రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి నుండి అన్నీ జిల్లాల కలెక్టర్లు, ఎస్పిలు, ఆర్మీ అధికారులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారులతో వర్చువల్‌గా సమావేశమై తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై దిశానిర్దేశం చేసారు. ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో ఏ క్షణంలోనైనా శత్రువుల దాడి జరిగే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వం నుండి హెచ్చరికలు వచ్చిన నేపథ్యంలో ప్రజలకు స్పష్టమైన సూచనలు, ఆదేశాలు ఇస్తూ, ప్రజలు భయభ్రాంతులకు గురి కాకుండా, అప్రమత్తంగా ఉండేలా యంత్రాంగం చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అన్నీ జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. విపత్తు పరిస్థితులు ఏర్పడినప్పుడు ఎలాంటి చర్యలు చేపట్టాలనే అంశాలపై సిఎం, జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. వీడియో కాన్ఫెరెన్స్‌కు ఒంగోలు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన మహోత్సవం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు కర్నూల్ రోడ్‌లోని శ్రీ గోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానం నందు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి 332వ ఆరాధన మహోత్సవాలు సోమవారం నుండి బుధవారం వరకు మూడు రోజులపాటు దేవస్థాన ప్రధాన అర్చకులు ఇంకొల్లు మధుసూదనా చారి అర్చకత్వంలో అంగరంగ వైభవంగా జరిగాయి మూడవరోజు బుధవారం శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవ సందర్భంగా దేవస్థానంలో ఉదయం సుప్రభాత సేవ గణపతి పూజ మండపారాధన ఉక్త. మూల మంత్ర హెూమం మహా నైవేద్యం మంత్రపుష్పం ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోనుగుంట వెంకట నాగ బ్రహ్మాచారి నూతలపాటి వెంకట శేషాచార్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# యుద్ధ సన్నద్ధతపై అవగాహన కల్పించిన పోలీస్ అధికారులు

బాపట్ల, మేజర్‌న్యూస్: భారత్ పాక్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్నందున సంక్షోభ సమయంలో పౌరులు తమను తాము ఏవిధంగా కాపాడుకోవాలో అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి లు సూర్యలంకలో జిల్లా అధికారులకు మాక్ డ్రిల్ నిర్వహణ పై దిశానిర్దేశం చేశారు. వారి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ సారథ్యంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు సిబ్బంది సంయుక్తంగా బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ లో మాక్ డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ లో భాగంగా రైల్వే స్టేషన్ లో అగంతకులు దాడులకు పాల్పడుతున్నారనే సమాచారంతో పోలీస్ యంత్రాంగం ఇతర శాఖల అధికారులు సిబ్బంది రైల్వే స్టేషన్ కు చేరుకొని తనిఖీలు నిర్వహించారు. ఆగంతుకుల దాడులలో గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించి ఆంబులెన్స్ లో వైద్యశాలకు తరలించడం జరిగింది. దాడులు జరిగే సమయంలో ప్రయాణికులను అప్రమత్తం చేసి సురక్షితమైన ప్రదేశాలకు తరలించారు. దాడులు జరిగే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించు





విధానం పై ప్రయాణికులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం భరత్ పాక్ ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయన్నారు. రైల్వే స్టేషన్ లో ఇద్దరు అగంతకులు దాడులకు పాల్పడుతున్నారని రాబడిన సమాచారం మేరకు పోలీస్, ఫైర్, రైల్వే, రెవెన్యూ, వైద్య, ఇతర శాఖల అధికారులు సిబ్బంది సంయుక్తంగా పదినిమిషాల వ్యవధిలోనే రైల్వే స్టేషన్ కు చేరుకుని తనిఖీలు చేయడం జరిగిందన్నారు. రైల్వే స్టేషన్ లో ఉన్న ప్రయాణికులను సురక్షితమైన ప్రదేశానికి తరలించడం జరిగిందన్నారు. గాయపడిన వారికి వైద్యుల సహాయంతో ప్రథమ చికిత్స అందించి హాస్పటల్ కు తరలించడం జరిగిం దన్నారు. ఏదైనా అనుకోని విపత్తు వస్తే అన్ని శాఖలు కలిసికట్టుగా ఏ విధంగా విధులు నిర్వహించాలి అనే దానిని దృష్టిలో ఉంచుకొని మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందన్నారు. ఏదైనా అనుకోని విపత్తు ఎదురైనప్పుడు ప్రజలు అధైర్య పడవద్దని ప్రజలకు సహాయం అందించడానికి జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, ఆర్డీవో గ్లోరియా, బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ రాంబాబు, రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్.ఐ లు మౌలుద్దీన్, శ్రీకాంత్, రైల్వే, వైద్య, అగ్నిమాపక ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## భారతదేశ సైన్యానికి మద్దతుగా సంఘీభావం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలను మట్టుపెట్టిన ఆపరేషన్ సింధూర్ నాయకత్వం వహించిన మహిళా పైలట్లకు జయహో నీరాజనాలని బీజేపీ పార్టీ జిల్లా నాయకులు షేక్ కరిముల్లా అన్నారు. కర్లపాలెం టీడీపీ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరిముల్లా మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కు ప్రపంచ దేశాలు స్వాగతించడం మంచి పరిణామమన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి భారత ప్రభుత్వం చేసే ప్రతి ప్రక్రియకు ప్రజలంతా ఎల్లప్పుడు తోడుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సమ్మెట నాగేంద్ర రెడ్డి, ఇండియన్ పీపుల్ ఆర్గనైజేషన్ భార్గవ రామ్ ఇండియన్ పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పాలకేంద్రం వద్ద క్షత్రియ యూత్ ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 101 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు ,టీడీపీ,జనసేన పార్టీ నాయకులు, క్షత్రియ నాయకులు అల్లూరి సీతారామరాజు విగ్రహంకు పులమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెనుమెత్స హరినాధ రాజు,వెంకటరామ రాజు,మంతెన హరినాధ రాజు,బలరా మరాజు, ముదునూరి రామ రాజు,సత్యంరాజు,కంకిపాటి నాగరాజు, షేక్ బాజి ,మాడా శ్రీనివాసరావు, మద్దిబోయిన బుల్లియ్య, జనసేన పార్థి అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, చిలకల సురేంద్రబాబు,కట్టా సుజాత,పిట్ల వసంతరెడ్డి పాల్గొన్నారు.

## యాదవపాలెం కొలుపులు ప్రారంభం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని తూర్పు సత్రం - యాదవ పాలెం గ్రామ కొలుపులు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. 07-05-2025 బుధవారంఉదయం గం. 8-00 లకు పోలేరమ్మ అమ్మవారి గటం కుండ ఊరేగింపు, రాత్రి గం. 7-00 లకు మారెమ్మ అమ్మవారి సంబరం జరిగాయి. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మా ట్లాడుతూ పోలేరమ్మ తల్లి, చెల్లెలు ముత్యాలమ్మ ఎలాంటి క్షుద్ర శక్తులను గ్రామంలోకి రానివ్వకుండా గ్రామానికి కాపలాగా ఉంటుంది అని తెలియజేశారు. తదుపరి జరగనున్న కార్యక్రమం వివరాలు తెలిపారు.ది. 08-05-2025 గురువారం ఉదయం గం. 8-00 లకు పోలేరమ్మ అమ్మవారి గటం కుండ ఊరేగింపు రాత్రి గం. 7-00 లకు ముత్యాలమ్మ అమ్మవారి సంబరం జరుగును. ఆడపడుచులచే అమ్మవారికి మంగళ హారతులు ఇవ్వబడును. ది.09.05.2025 శుక్రవారం ఉదయం గం. 8-00 లకు పోలేరమ్మ అమ్మవారి గటం కుండ ఊరేగింపు,అమ్మవారి నైవేద్యం రాత్రి గం. 7-00 లకు కనకదుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు నిర్వహించనున్నారు. ఆడపడుచులచే అమ్మవారికి పొంగళ్ళు సమర్పించుట, అమ్మవారికి చుట్టలు, రొట్టెలు, నల్ల జాకెట్టు ముక్కలు, పసుపు కుంకములు, కొబ్బరికాయలు సమర్పించనున్నారు. ది. 10-05-2025 శనివారం ఉదయం గం. 8-00 లకు పోలేరమ్మ అమ్మవారి గటం కుండ ఊరేగింపు అమ్మవారి నైవేద్యం రాత్రి గం. 7-00 లకు మహాలక్ష్మమ్మ అమ్మవారి ఊరేగింపు జరుగును. ఆడపడుచులచే అమ్మవారికి మంగళ హారతులు ఇవ్వబడును. ఆఖరి రోజు ది. 11-05-2025 ఆదివారం ఉదయం గం. 8-00 లకు పోలేరమ్మ అమ్మవారి గ్రామస్థులచే పొంగళ్ళు సమర్పించనున్నారని తెలిపారు ఉత్సవ కమిటీ సభ్యులు. ప్రతిరోజు మాతంగిచే సంబరం జరుగునని ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు బాపట్ల యాదవపాలెం గ్రామ పెద్దలు, కమిటీ మెంబర్లు, ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామస్థులు.

## నాటుసారా తయారీ, ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి వారి కార్యాచరణ ప్రణాళికలో ఒంగోలు ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయ, ఒంగోలు ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్నెంట్ ఏ జనార్దన్ రావు, బాపట్ల ఎఫ్ఎస్సి జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి బి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నవోదయం 2.0 లో భాగంగా బుధవారం బాపట్ల మండలం వెదుళ్ళపల్లి గ్రామంలో నాటుసారా తయారి స్థావరాలపై దాడులు నిర్వహించి, నాటు సారాయి తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 04 లీటర్ల నాటుసారాయి స్వాధీనం చేసుకుని సీజ్ చేసి, 400 లీటర్ల నాటుసారాయి తయారీకి ఉపయోగించు బెల్లపు ఊటను ధ్వంసం చేసి, వారి ఇరువురిని రిమాండు కు తరలించడమైనది. ఈ దాడులలో బాపట్ల ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.గీతిక, సబ్-ఇన్స్పెక్టర్ ఎస్.మౌనిక, ఒంగోలు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ ఎస్.రామారావు, బాపట్ల ఈ ఎస్ టి ఎఫ్ సబ్-ఇన్స్పెక్టర్ ఎ.శ్రీనివాసరావు, వెదుళ్ళపల్లి పోలీస్ ఎస్ హెచ్ ఓ పి.భాగ్యరాజు, చీరాల ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగేశ్వర రావు, రేపల్లె ప్రొహిబిషన్, ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్ టి.రాజశ్రీ, పర్చూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ ఎం.శ్రీధర్ బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బీసీ వెల్ఫేర్ జేఏసీ ఏర్పాటు



బాపట్ల, మేజర్‌న్యూస్: బీసీ వెల్ఫేర్ జేఏసీ సమావేశం అద్దంకి నియోజక వర్గం లోని సింగరకొండ లో బీసీ వెల్ఫేర్ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేషు ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా నూతన కమిటీ ప్రకటించటం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షుడిగా కొండూరు గోవిందు, ఉపాధ్యక్షులుగా గుంజి కోటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా జి కోటేశ్వర రావు, జనరల్ సెక్రెటరీగా కడియం రేణుక రవికుమార్ , జిల్లా ఆర్గనైజర్ గా అంగలకుదురు టీ నటరాజన్, కార్యవర్గ సభ్యులుగా డి సురేష్ లను నియమిస్తున్నట్లుగా ప్రకటించారు. బీసీ వెల్ఫేర్ జేఏసీ స్టేట్ కమిటీ లోకి రామంజి రాంబాబుని తీసుకోవడం జరిగిందని అంగిరేకుల ఆశీస్సు తెలియపరిచారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: సత్య సాయిబాబు మందిరంలో వాసవి క్లబ్ ,వాసవి క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఆలయ పూజారులు పవన్ శర్మ ,శిమన్నారాయన ఆధ్వర్యంలో అమ్మవారికి గణపతిపూజ, పుణ్యాహవాచన, విశేష అభిషేకాలు, కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు.భక్తులకు అన్న ప్రసాదంను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తునుగుంట్ల లలితబాబు, పెబ్బిశెట్టి వెంకట రంగారావు,రామ్మోహన్ రావు,తునుగుంట్ల వెంకట సుబ్బారావు,కోడూరి చంద్ర,చేబ్రోలు విజయలక్ష్మి,నాళం అనిత,సువర్చల, ఆలపాటి అనూష,పరమేశ్వరి,మువ్వల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కుట్టుశిక్షణతో మహిళలకు ఉపాధి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి కలుగుతుందని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం పి కె ఆర్ జూనియర్ కళాశాలలో బీసీ కార్పొరేషన్, ఈ డబ్ల్యూస్ వారి సహకారంతో మహిళలకు ఇస్తున్న కుట్టు శిక్షణ కార్యక్రమంను ఎంపీడీఓ శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 90 రోజుల పాటు కుట్టు శిక్షణ ఉంటుందన్నారు.75 రోజుల పాటు క్రమం తప్పకుండా కుట్టు శిక్షణ నేర్చుకొంటే కుట్టు మిషన్ తో పాటు 2 లక్షలతో ఉపాధి కల్పించబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షణ ఉపాధ్యాయరాలు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## భారత సైన్యానికి అభినందనలు తెలిపిన బిజెపి నాయకులు



రేపల్లె మేజర్ న్యూస్: పాకిస్తాన్ లో వున్న ఉగ్ర వాద శిబిరాలపై విరుచుకు పడుతున్న భారత సైన్యానికి రేపల్లె పట్టణ బిజెపి నాయకులు మద్దతు పలికారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు చందు గుమ్మడి సాంబశివరావు, పిన్ని సాంబశివరావు, మోర్ల కృష్ణ ప్రసాద్, సత్యసాయి బాబు, కిషోర్ బాబు, ఎం సురేష్, సాయి లీల, సుగ్గుల సుందరయ్యలు భారత సైన్యానికి అభినందనలు తెలిపారు.

# ముప్పాళ్ళపాడులో దామోదరం సంజీవయ్య వర్ధంతి



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ముప్పాళ్ళపాడు గ్రామంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి, మొదటి దళిత ముఖ్యమంత్రి క్రీస్తు శేషులు దామోదరం సంజీవయ్య వర్ధంతి కార్యక్రమం ఉమ్మడి ప్రకాశం జిల్లా మాల జేఏసీ ప్రధాన కార్యదర్శి కొటికల బాలబాదుర్ల ఆధ్వర్యంలో చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి వృద్ధాప్య పింఛన్ల పథకం, వితంతు పింఛన్ పథకం ప్రారంభించారు 1960 సంవత్సరంలో దళితులకు ఆరు లక్షల ఎకరాల ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని పుట్టిన మూడు రోజుల్లోనే తండ్రిని కోల్పోయిన ఆయన కష్టపడి చదివి ఆ రోజుల్లోనే మద్రాసు లా కాలేజీలో లాయర్ డిగ్రీ పొందారు ఎనిమిది కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి గొడ్డుకారం జొన్న రొట్టె తిని పై చదువులు చదివి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన ఆయన ఏనాడు స్వార్థం లేకుండా సమాజసేవే ముఖ్యమని జీవించిన ఆయన గణిత ఉపాధ్యాయునిగా పనిచేస్తూ కష్టపడి చదివారు. మాజీ ప్రధాని క్రీస్తు శేషులు నెహ్రూ సార్ అని పిలిచేవారు. అంతటి ఘనత మరెవరికి దక్కుతుందని ఆయన ఆశయాలను మనము దరం ముందుకు తీసుకువె ళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ళ బాలయ్య దమ్ము కొండయ్య దమ్ము చెన్నకేశయ్య దమ్ము బాల వెంకటేశ్వర్లు దమ్ము నాగరాజు కొటికల చెన్న కృష్ణయ్య, దమ్ము బాలచంద్రుడు, కొటికల లింగయ్య, కొటికల వెలుగొండయ్య, కొటికల తిరుపతిరావు, పెరుమాళ్ళ బాల చంద్ర, కొటికల బాలకేశవులు, దమ్ము బాల య్య, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులకు చట్టాలపై అవగాహన




కనిగిరి, మేజర్‌న్యూస్: మేడే వారోత్సవాల్లో భాగంగా బుధవారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి బి.రూపశ్రీ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని పివిఆర్ పార్క్ నందు అసంఘటిత కార్మికులకు చట్టాలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సయ్యద్ షాహిద్ మాట్లాడుతూ వేతన సవరణ చట్టం, హక్కులు, బాధ్యతల గురించి తెలియజేశారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 15100కు ఫోన్ చేసి న్యాయ సలహాలను పొందవచ్చునని తెలియజేశారు. రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కార్మిక శాఖ సహకారంతో వివిధ ప్రభుత్వ శాఖలు, గుడ్ హెల్ప్, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికులకు వారం రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. కార్మిక శాఖ అధికారి సుబ్బారాయుడు కార్మిక శాఖలో అమలవుతున్న ప్రభుత్వ పథకాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో న్యాయవాదుల గుమస్తాల సంఘం అధ్యక్షులు సయ్యద్ యాసిన్, పోలీస్ బాలకృష్ణ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు 101 వర్ధంతి



బాపట్ల, మేజర్‌న్యూస్: క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో సూర్యలంక రోడ్ లోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పూలమాలలు వేసి బుధవారం ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా మన్యం ప్రజల హక్కుల కోసం సాయుధ పోరాటాన్ని సాగించిన భారతీయ విప్లవకారుడు అని, అతని విరోచిత సాహస కృత్యాలకు ప్రజలు అతనికి మన్యం వీరుడు, అగ్గి పిడుగు బిరుదులు అందించారన్నారు. రెండేళ్లపాటు బ్రిటిష్ వాళ్లకు కంటిమీద నిద్ర లేకుండా చేసిన మన్యం వీరుడు. సీతారామరాజు 1924 మే7న శాశ్వత నిద్రలోకి జారుకున్నారని పేర్కొన్నారు. వర్ధంతి కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు : కోన రఘుపతి, ఎమ్. అనంత వర్మ రాజు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీమన్నారాయణ, కాంగ్రెస్ పార్టీ బాపట్ల పార్లమెంటు ఇంచార్జ్ గంట అంజిబాబు, పఠాన్ రాజేష్, బిజెపి నాయకులు, మహిళలు, క్షత్రియ సేవా సంఘం అధ్యక్షులు మంతెన ఆనంద గజపతిరాజు, ఉపాధ్యక్షులు పెనుమెచ్చ నటరాజు, కార్యదర్శి కె. భాస్కర రాజు, సభ్యులు చంపాటి జయ నాగరాజు, ఎం. విష్ణువర్ధన్ రాజు, కనకరాజు, హరే రామరాజు, శ్రీనివాసరాజు, రామకృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలసిన కాటి కమలాకర్



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ను కలిసిన కాటి కమలాకర్. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం నేటి దినపత్రిక సూర్య బాపట్ల ప్రతినిధి స్టాఫ్ రిపోర్టర్ కాటి కమలాకర్ జిల్లా ఎస్పీ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే, నేటి దినపత్రిక సూర్య డైరీ ని అందించి పరిచయం చేసుకున్నారు. వారితోపాటు నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్ శ్రీకాంత్, మరియదాసు పాల్గొన్నారు.

## అసమాన పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు




దర్శి, మేజర్‌న్యూస్: మన్యం ప్రాంతంలో అమాయకులైన గిరిజన ప్రజలను సాయుధులుగా మలిచి వీరోచిత పోరాటాలతో బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన అసమాన యోధుడు అల్లూరి సీతారామరాజుని డివైఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి కంకణాల ఆంజనేయులు అన్నారు. బుధవారం దర్శిలోని సుందరయ్య భవన్‌లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అల్లూరి సీతా రామ రాజు 101 వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కేవి పిచ్చయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా స్వాతంత్ర పోరాటం జరుగుతున్న సందర్భంలో నేటి ఆంధ్రప్రదేశ్ లోని గోదావరి జిల్లాల అటవీ ప్రాంతంలో పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులను అడ్డుకుని, అటవీ ఉత్పత్తులను సేకరించకుండా ఆటంకాలు కల్పించి, వారి జీవన భ్రుతిపై దెబ్బకొట్టి, విపరీతమైన పన్నుల భారాలు వేసిన బ్రిటిష్ ప్రభుత్వంపై అల్లూరి సీతారామరాజు సాయుధ పోరాటాన్నీ సాగించారని తెలిపారు. 1922–24 మధ్య రెండు సంవత్సరాలకు పైగా సాగిన ఆ పోరాటంతో బ్రిటిష్ ప్రభుత్వం హడలిపోయిందని ఆయన గుర్తు చేశారు. 27 ఏళ్ల వయసులోనే రెండు సార్లు దేశమంతా తిరిగి, అనేకమంది జాతీయ నాయకులను కలుసుకొని, ఆనాడు జరుగుతున్న జాతీయ ఉద్యమాన్ని అర్థం చేసుకొని ఈ పోరాటానికి దిగారని తెలిపారు. డి.వై.ఎఫ్.ఐ నాయకులు యు.నాగరాజు మాట్లాడుతూ సీతారామరాజు జీవిత చరిత్రను నేటి విద్యార్థులకు పాఠ్యాంశంగా పెట్టాలని కోరారు. ఆయన ఆశయాల సాధనకు నేటి యువతరం పోరాడాలని పిలుపునిచ్చారు. ముందుగా సీతారామరాజు చిత్రపటానికి సిపిఎం దర్శి మండల కన్వీనర్ సందు వెంకటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు తాండవ రంగారావు, మండల నాయకులు యు.నారాయణ, డివైఎఫ్ఐ నాయకులు షేక్ పీరా సాహెబ్, కంఠా వెంకట్రావు, జి.కొండారెడ్డిలు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ ఐక్యవేదిక ఆవిర్భావం



అద్దంకి, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా బీసీ సంక్షేమసంఘం ఐక్యవేదిక ఎంపిక బుధవారం శింగరకొండ వద్ద జరిగింది. వడ్డెర సంఘం అన్నదాన సత్రం నందు జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేష నేతృత్వంలో నూతన కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షులుగా కొండూరి గోవిందు, ఉపాధ్యక్షులుగా 20వ వార్డు కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు, ప్రధానకార్యదర్శిగా కడియం రేణుకా రవికుమార్. ఆర్గనైజర్ గా అంగలకుదురు నాగరాజన్ కార్యవర్గ సభ్యులుగా సురేష్ ను ఎంపిక చేశారు.

## పాఠశాలలో ఐఎఫ్‌బి ప్యానల్ డిజిటల్ టివి ధ్వంసం



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: మండలంలోని శీలం వారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐఎఫ్‌బి ప్యానల్ బోర్డు డిజిటల్ టివి(సుమారు లక్షరూపాయలు విలువ)ని బుధవారం మధ్యాహ్నం గుర్తుతెలియని వ్యక్తులు బండరాయితో పగులకొట్టి ధ్వంసం చేసిన సంఘటన జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్.తిరపతయ్య, పియంసి చైర్మన్ యం.మస్తానయ్య తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్రప్రభుత్వం ప్రతిపాఠశాలకు అయిదు లక్షల రూపాయలు విలువజేసే ఐదు ప్యానల్ బోర్డులు ఏర్పాటు చేయగా బుధవారం మధ్యాహ్నం సుమారు 2.30 ప్రాంతంలో డిజిటల్ టివి ప్యానల్ బోర్డు ఉన్న గది తాళాలు పగులకొట్టి తలుపులు తీసి బండరాయితో డిజిటల్ టివిని ముక్కలు ముక్కలుగా ధ్వంసం చేశారు.ఇదే పాఠశాలలో గతనెల 23వతేదీ మధ్యాహ్నం సమయంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలు రెండింటిని ధ్వంసం చేయగా స్థానిక పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేసినా తగిన చర్యలు తీసుకోలేదని బుధవారం ప్యానల్ బోర్డు డిజిటల్ టివి ధ్వంసం చేసిన దానిమీద స్థానిక పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వెంటనే స్థానిక యస్ఐ ఆర్.సుమన్ సిబ్బందిని తీసుకుని పాఠశాల తరగతిగది డిజిటల్ టివి ధ్వంసం చేసిన విధానాన్ని పరిశీలించినట్లు పాఠశాలలో విలువైన రికార్డులు విద్యాసామగ్రి, విలువైన వస్తువులు ఉన్నట్లు సంరక్షణకు చర్యలు తీసుకుని ధ్వంసం చేసిన భాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేసినట్లు హెచ్.యం, పియంసి చైర్మన్ తెలిపారు.

## విద్యుత్తు వైర్లను అపహరిస్తున్న వ్యక్తులపై నిఘా



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: పంట పొలాల్లోని విద్యుత్ మోటార్ల వైర్లను అపహరించకపోతున్న వ్యక్తులపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సిపిఐ బృందం విజ్ఞప్తి చేసింది. భట్టిప్రోలు మండలంలోని లంక గ్రామాల్లోను,మాగాణి భూములలో పంటలకు భూగర్భ జలాలను అందించేందుకు రైతులు ఏర్పాటుచేసిన విద్యుత్ మోటార్లకు సంబంధించి వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించకపోతున్నారన్న విషయం తెలుసుకున్న సిపిఐ బృందం బుధవారం లంక భూముల్లో,మాగాణి భూముల్లో పర్యటించి విద్యుత్ మోటార్ల వైర్లు అపహరణకు గురైన తీరును పరిశీలించిన అనంతరం రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిపిఐ బృందం నాయకులు నాగాంజనేయులు ,బందారు శ్రీనివాసరావు, గొట్టుముక్కల బాలాజీ లు మాట్లాడుతూ గత మూడు నెలలుగా మోటార్ల వైర్లు అపహరణకు గురవుతున్నాయని దాదాపు 100 మోటార్లకు సంబంధించి వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు కు పోయినట్లు రైతులు తెలిపారని వారు చెప్పారు. గుర్తుతెలియని వ్యక్తులు అపహరించకపోతున్న విద్యుత్ మోటార్ల వైరు ఒక్కొక్క మీటరు రూ.140ల నుంచి రూ.150ల వరకు ఉంటుందని ఒకొక్క మోటారు వద్ద 10 నుంచి 20 మీటర్ల వైర్లను అపహరించుకు పోతునట్లు రైతులు తమ దృష్టికి తీసుకు రావడం జరిగిందని సిపిఐ నాయకులు నాగాంజనేయులు, శ్రీనివాసరావు,బాలాజీలు తెలిపారు.ఈ విషయమై భట్టిప్రోలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా భట్టిప్రోలు పోలీసులు ఆయా ప్రాంతాల్లో మోటార్ల వైర్లు అపహరణకు గురైన తీరును పరిశీలించి వెళ్లినట్లు రైతులు తెలిపారని వారు చెప్పారు.విద్యుత్ మోటార్ల వైర్లను అపహరిస్తున్న గుర్తుతెలియని వ్యక్తులపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి దోషులను శిక్షించి ఆర్థికంగా నష్ట పోతున్న రైతులను కాపాడాలని నాగాంజనేయులు, శ్రీనివాసరావు,బాలాజీ లు కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు కొమ్మినేని శ్రీమన్నారాయణ,కొసరాజు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# శత్రువుల దాడి హెచ్చరికల నేపథ్యంలో మాక్ డ్రిల్





సూర్య ప్రతినిధి బాపట్ల: శత్రువుల దాడి హెచ్చరికల నేపథ్యంలో బాపట్ల జిల్లాలో మాక్ డ్రిల్ నిర్వహించామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఉగ్రవాదంపై భారత ప్రభుత్వం యుద్ధం ప్రకటించిన నేపథ్యంలో రాబోయే విపత్తు పై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, భారత త్రివిధ దళాలకు సంబంధించిన దళాధిపతులు, విమానాశ్రయాలు, నౌకాశ్రయాల అధిపతులు, విపత్తు నిర్వహణ పర్యవేక్షణ అధికారులతో అత్యవసర వీక్షణ సమావేశం బుధవారం నిర్వహించారు. ఏ క్షణంలోనైనా శత్రువుల దాడి జరిగే అవకాశం ఉందని ప్రమాద హెచ్చరికలు వచ్చిన నేపథ్యంలో అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్య మంత్రి తెలిపారు. విపత్తు పరిస్థితులు ఏర్పడితే పౌరులకు ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అందుబాటులో ఉండే వనరులను వినియోగించడం, లేనిచోట వనరులు సమకూర్చే అంశాలపై అధికారులకు ఆయన మార్గనిర్దేశం చేశారు. శత్రువుల దాడిలో సాధారణ పౌరుల ప్రాణాలకు ఎలాంటి నష్టం జరగకు ండా తీసుకోవలసిన చర్యలపై ప్రణాళిక రూపొందించ్చామని జిల్లా కలెక్టర్ వెంకట మురళి రాష్ట్ర ముఖ్యమంత్రి కి వివరించారు. వైమానిక దళం అధికారులతో సూర్యలంక, రైల్వే స్టేషన్ వద్ద మాక్ డ్రిల్ నిర్వహించిన అంశాలను ఆయన దృష్టికి తెచ్చారు. ప్రజలకు తక్షణమే వైద్య సహాయం ఎలా అందించాలి, ఏదైనా ప్రమాదం జరిగితే తక్షణమే ఏం చర్యలు తీసుకోవాలనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించామన్నారు. ఒకవేళ రైల్వేస్టేషన్, రహదారులు, చెరువులపై దాడి జరిగితే తక్షణమే ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించామన్నారు. ఆకస్మికంగా వచ్చే విపత్తును ఎదుర్కోవడానికి సంసిద్ధం అయ్యామన్నారు. వాయిసేన అధికారు లతో కలిసి మాక్ డ్రిల్ చేసి పరిస్థితులను అంచనావేశామన్నారు. అత్యవసరంగా చేపట్టాల్సిన అంశాలపై చర్చించామన్నారు. పౌరులను కాపాడటానికి ముందస్తు జాగ్రత్త చర్యలు, విపత్తు జరిగితే ఆ ప్రాంతాల నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంపై అన్ని చర్యలకు సిద్ధం అయ్యామన్నారు. శత్రువుల దాడి హెచ్చరికల నేపథ్యంలో సూర్యలంక సముద్రమార్గం వద్ద నిరంతర నిఘా మరింత పెంచామని సూర్యలంక వాయిస్ సేన సిడిఆర్ రాష్ట్ర ముఖ్య మంత్రి కి తెలిపారు. జిల్లా కలెక్టర్, అధికారులతో సమావేశమై సమన్వ యంతో చేపట్టాల్సిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించామన్నారు. ఇప్పటికే మాక్ డ్రిల్ సమర్థంగా నిర్వహించా మన్నారు. వీక్షణ సమావే శంలో జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా విపత్తు నిర్వహణ, పర్యవేక్షణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు ప్రణాళికతో సంసిద్ధం అవ్వాలి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల: విపత్తు నిర్వహణ పై తీసుకోవాల్సిన ముందస్తు చర్యల గురించి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ సూర్యలంక లోని ఎయిర్ బేస్ స్టేషన్ లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించిన నేపథ్యంలో రాబోయే విపత్తు పై తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్, సూర్యలంక ఎయిర్ బెస్ స్టేషన్ సెక్షన్ ఆఫీసర్ రాబోయే విపత్తు గురించి సమాలోచన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యలంక ఎయిర్ బేస్ స్టేషన్ కేటగిరి 2 పరిధిలోకి రాదని తెలిపారు. ఇక్కడ నుండి ఎటువంటి మిస్సైల్ దాడులు, ఆపరేషన్లు నిర్వహించడం లేదని తెలిపారు. పాకిస్తాన్ నుండి మిస్సైల్ ప్రయోగించినప్పుడు సూర్యలంక ఎయిర్ బేస్ అధికారులు రాడార్ ద్వారా 200 కిలోమీటర్ల దూరం నుండి వాటిని పసిగట్టి పోలీసు వారికి సైరన్ ద్వారా ముందుగా హెచ్చరిక జారీ చేస్తారని తెలిపారు. ఆ హెచ్చరికలు వచ్చినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విపత్తు నివారణకు సంబంధించి కలెక్టరేట్ పరిధిలో ఒక కంట్రోల్ రూమ్, పోలీస్ శాఖ పరిధిలో మరొక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడుతుందని అన్నారు. సెల్ ఫోన్ టవర్లు విధ్వంసం అయ్యే పరిస్థితులు కారణంగా కలెక్టరేట్, పోలీసు, ఎయిర్ బేస్ స్టేషన్ వారితో అనుసంధానం చేయబడే ల్యాండ్ లైన్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ దూడి, అన్ని శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, మున్సిపల్ అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన యోధుడు అల్లూరి: డాక్టర్ ఎం.సర్దార్‌బేగ్



బాపట్ల, మేజర్‌న్యూస్: దేశ స్వాతంత్రం కోసం 27 సంవత్సరాలకే తన ప్రాణాలర్పించిన పోరాట యోధుడు, మన్యం వీరుడు, పాలిత పీడిత గిరిజనుల పాలిట దైవం, తెల్లదొరల పాలిట సింహ స్వప్నం, మన్యం దొర అల్లూరి సీతారామరాజు అని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ కొనియాడారు. ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో బుధవారం నాడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కళాశాలలో ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర చరిత్రలో అల్లూరికి ప్రత్యేక అధ్యాయం ఉందన్నారు. అల్లూరి సీతారామ రాజు భారత స్వాతంత్ర్య ఉద్యమంలో, ముఖ్యంగా నేటి ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన ప్రాంతాలలో కీలక పాత్ర పోషించాడు. గెరిల్లా యుద్ధ వ్యూహాలు మెరుగైన సాయుధ బ్రిటిష్ దళాలతో పోరాడటానికి ఆయన సమర్థవంతమైన గెరిల్లా యుద్ధ వ్యూహాలను ఉపయోగించారు. ఆయన గిరిజన ప్రజలకు ప్రతి ఘటనకు చిహ్నంగా మారారు మరియు వారిలో దైవిక లేదా వీరోచిత వ్యక్తిగా చూడబడ్డారు. చివరికి ఆయనను 1924లో 27 సంవత్సరాల వయసులో బ్రిటిష్ దళాలు బంధించి చంపాయి. ఆయన త్యాగం ఆయనను జానపద వీరుడిగా, అమరవీరుడిగా చేసింది, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో, స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని అర్పించిన స్వాతంత్ర్య సమరయోధుడిగా ఆయనను స్మరించుకుంటారు. భారత ప్రభుత్వం ఆయనను విగ్రహాలు, సినిమాలు, స్మారక కార్యక్రమాలతో సత్కరించింది. ఆయన తరతరాలకు స్ఫూర్తినిచ్చాడు అని తెలిపారు. డాక్టర్ ఈ. గౌతమి ఓ.ఎస్.ఎ అసిస్టెంట్ ప్రొఫెసర్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ సి.హెచ్. సోమేశ్వరరావు, డాక్టర్ ఎన్ వినోద, డాక్టర్ ఎస్ బ్లెస్సి సాగర్, వై అరుణ కుమారిబీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి పద్మబీ టీచింగ్ అసోసియేట్స్ డాక్టర్ దిలీప్ సేన్, లక్ష్మీ లావణ్య, నూకరత్నం, వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ ఫణీంద్ర కుమార్ తదితర బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ దుకాణ కట్టడాలను తొలగించిన కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణంలో పెదనందిపాడు ఫ్లైఓవర్ కింద రైలు పేట ప్రాంతంలో అక్రమ కట్టడాల దుకాణాలను తొలగించిన పురపాలక కమిషనర్ జి రఘునాథరెడ్డి. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా నిలిచిన ప్రభుత్వ స్థలంలోని దుకాణాలను తొలగించారు బాపట్ల పురపాలక సంఘం కమిషనర్ జి రఘునాథరెడ్డి. ఫ్లై ఓవర్ ఎక్కుటకు ఏర్పాటుచేసిన మెట్ల దారి పక్కన దుకాణాలను ఏర్పాటు చేసుకొని ఆ ప్రాంతంలో ఉన్న వైన్ షాపును ఆధారంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. అటుగా వెళుతన్న మహిళలకు ఇబ్బందికరంగా ఉందని అనేక ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఆక్రమణ దుకాణాల నిర్మూలన చేశామని తెలిపారు పురపాలక సిబ్బంది. ఈ చర్యలకు ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నారు పురపాలక కమిషనర్.

# దర్శిలో జయహో భారత్



దర్శి, మేజర్‌న్యూస్: ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావటంతో దర్శిలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. గడియార స్థంభం వద్ద విజయోత్సవమును పురస్కరించుకొని తహసీల్దార్ యం.శ్రవణ్ కుమార్, కమిషనర్ మహేష్, ఎస్ఐ యం.మురళీ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పహాల్గంలో జరిగిన ఉగ్రముఖ దాడికి ప్రతీకార చర్యగా భారత ఆర్మీ జరిపినటువంటి ఆపరేషన్ సింధూర్ చర్యల్లో పాల్గొన్న సైనికులకు దర్శి ప్రజల తరపున అభినందనలు తెలిపారు భారత సైన్య విరోచిత పోరాటాలతో ఉగ్రముకలను మట్టి కరిపించారని ఆయన అన్నారు. దేశంలోనే 140 కోట్ల మంది ప్రజలు భారత సైన్యానికి వారి పోరాట పటిమకు జేజేలు పలుకుతున్నారన్నారు. తాసిల్దార్ శ్రావణ కుమార్ ఉద్వేగ భరిత ప్రసంగం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ఎస్ఐ యం.మురళీ మాట్లాడుతూ సిందూర్‌పై పీఓకే, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలు, మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయాలనే లక్ష్యంతో భారత సాయుధ బలగాలు ఆపరేషన్ సిందూర్ నిర్వహించి ఉగ్ర ముఖలను మట్టి కరిపించిన భారత్ సైన్యానికి ప్రజలు జేజేలు పలుకుతున్నారని అన్నారు. తొమ్మిది ప్రదేశాలలోని ఉగ్ర స్థావరాలపై భారత్ సైన్యం దాడి చేసి భారత్ అంటే ఏంటో నిరూపించాయాని ఎస్ఐ అన్నారు. ఈ చర్యలతో పాటు, పహల్గామ్‌లో అమాయక ప్రజల ఊచకోతకు బాధ్యులైన వారిని అప్పగించాలని, దాని భూభాగం నుండి ఎటువంటి ఉగ్రవాద శిబిరాలు పనిచేయకుండా చూసుకోవాలని పాకిస్తాన్‌పై ఒత్తిడి కొనసాగించాలని భారత ప్రభుత్వం ప్రజల ఐక్యతను, దేశ సమగ్రతను కాపాడేలా చూడాలని సంఘ సేవకులు జి.వి.రత్నం కోరారు. ముందుగా కేక్ కట్ చేసి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## హనుమంత వాహనంపై భావదేవుడు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం లో కొలువై ఉన్న శ్రీ క్షీర భావనారాయణ స్వామి వారి 1432 వ వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం హనుమంత వాహనం పై సీతా లక్ష్మణ సమేత కోదండ రామ స్వామి వారి గా గ్రామోత్సవంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## టీడీపీలో చేరిన ఒకటో వార్డు కౌన్సిలర్ బాబ్జి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల మున్సిపాలిటీ ఒకటవ వార్డు కౌన్సిలర్ మొగిలి బాబ్జి టీడీపీలో చేరాడు. బుధవారం విజయవాడలోని ఎమ్మెల్యే మాలకొండయ్య, టీడీపీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాద్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకొన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిచిన మొగిలి బాబ్జి తదుపరి వైసీపీలో చేరారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, అదేవిధంగా ఎమ్మెల్యే మాలకొండయ్య చీరాల అభివృద్ధికి చేపడుతున్న పలు కార్యక్రమాలు చూసి టీడీపీలో చేరినట్లు కౌన్సిలర్ బాబ్జి తెలిపారు. ఆయన వెంట వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి: మేకల




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రసాద్. బుధవారం స్థానిక అంబేద్కర్ భవనంలో జరిగిన కార్మిక సంఘాల జిల్లా సదస్సులో ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానంలోని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బత్తుల శామ్యూల్, ఐఎఫ్టియు, సిఐటియు జిల్లా నాయకులు, నాయకులు పాల్గొన్నారు.

# సావిత్రిని కలసిన ఆరెకొండ హరిప్రసాద్



పామూరు, మేజర్‌న్యూస్: రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రిని టిడిపి రజక సాధికార సమితి జిల్లా కన్వీనర్ ఆరెకొండ హరిప్రసాద్ కలిశారు. బుధవారం సావిత్రి ఒంగోలు వచ్చిన సందర్భంగా మర్యాద అపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. రజకులు ఎదుర్కొంటున్న పలు విషయాలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆరెకొండ హరిప్రసాద్ మాట్లాడుతూ దేవాదాయ, వైద్య, పోలీస్, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు శాఖల్లో దోబీ కాంట్రాక్టులు కేవలం రజకులకే కేటాయించే ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 27 ని తక్షణమే అమలు చేయాలని కోరారు. మున్సిపల్, కార్పొరేషన్ పరిధిలో ఐదు శాతం ప్రభుత్వ వ్యాపార సముదాయ సమూహాలు రజకులకు జీవో నెంబర్ 18 ని గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ వ్యాపార సముదాయాల్లో ఐదు శాతం షాపులను రజకులకు కేటాయించే జీవో నెంబర్ 19ని తక్షణమే అమలు చేయాలని కోరారు. రజకులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. రజకులకు ప్రభుత్వం కేటాయించే పథకాలను దరిచేరేలా కృషి చేయడం జరుగుతుందని వారికి రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి తెలిపినట్లు టిడిపి రజక సాధికార సమితి జిల్లా కన్వీనర్ అరెకొండ హరిప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి పొదిలి శ్రీను, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కోమటి గుంట్ల వీరయ్య, బీసీ సెల్ అధికార ప్రతినిధి బాల వెంకట రమణ, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# అవకతవకలు పాల్పడితే చర్యలు తప్పవు: ఏపిఓ





ముండ్లమూరు మేజర్ న్యూస్. ఉపాధి హామీ పథకం పనులులో అవకతవకలుకి పాల్పడితే చర్యలు తప్పవని, గ్రామపంచాయతీలలో 6000 మందికి ఉపాధి హామీ పథకం పనులు కల్పించి పనులు చేయించాలని ఏపీఓ పి. వెంకట్రావు ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. స్థానిక ఉపాధి హామీ పథకం కార్యాలయంలో బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఏపీవో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో అవకతవకల కు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని జాబ్ నుండి తీసివేయడం జరుగుతుంద న్నారు. మండలంలో మొత్తం 12500 జాబ్ కార్డులు ఉన్నాయని వాటిలో కనీసం 6000 మంది కూలీలతో ఉపాధి పనులు చేయించి ప్రతి కూలీకి 300 రూపాయలు తగ్గకుండా పనిచేయించాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. పని ప్రదేశాలలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టెంటు, మంచినీటి వసతి, మెడికల్ కిట్ అందు బాటులో ఉంచాలని సూచించారు. ఉపాధి హామీ పనులలో ఒకరికి బదులుగా మరొకరు వచ్చి పని చేయకూడదని, తల్లిదండ్రుల జాబు కార్డు పై విద్యా ర్థులు వచ్చి పనిచేస్తే అలాంటి వారిపై చర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు. ఈసీ శివరామకృష్ణ, టి ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

ముండ్లమూరు మేజర్‌న్యూస్: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఏ గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని డిఎల్పిఓ ఆర్. పద్మ కార్యదర్శులు, సర్పంచులకు సూచించారు. మండలంలోని నూజల్లపల్లి, తూర్పు కంభంపాడు గ్రామ పంచాయతీలను డిఎల్పిఓ ఆర్. పద్మ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా ఆ రెండు గ్రామాలు పంచాయతీలలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా చెత్తకుప్పలు ఉండరాదని, రోడ్డు పక్కన ఎరువు దిబ్బలు వేయకుండా కార్యదర్శులు చర్యలు తీసుకొని గ్రామపంచాయతీలను అందంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలలో వర్మీ కంపోస్ట్ ఎరువును తయారు చేయాలని, తడి పొడి చెత్త లను వేరు చేయడం ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఆయా గ్రామ పంచాయతీలోని పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు బి.వేణుగోపాల్, టి.స్వర్ణలత, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.





# నేడు వీరయ్యచౌదరి సంస్మరణ సభ

## ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బి.ఎన్ విజయ్‌కుమార్

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అమ్మానబ్రోలు గ్రామంలో గురువారం మాజీ ఎంపిపి బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి పెద్దకర్మ సందర్భంగా సంస్మరణ సభ జరిగే ప్రాంగణం వద్ద ఏర్పాటులను భోజనాల స్థలంను పరిశీలించి అనంతరం మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబుని సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల పార్టీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్ కుమార్, ఈదర మోహన్, గుమ్మడి సాయిబాబా, రంపతోటి అంకారావు, ఇంటూరి శ్రీనివాసరావు, ఈదర నాని, వలేటి పాండురంగ, ఆళ్ళ నాగార్జున, వారి కుటుంబ సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ షాక్‌తో ఒకరు మృతి

## : మరొకరికి గాయాలు :



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు మండలం పి.గుడిపాడు సమీపంలోని గుమ్మలం పాడు గ్రామం వెళ్లే ఎన్ఎస్పి కాలువ సమీపంలోని పొలాల్లో అడవిపందుల వేటకు కొరకు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు తగిలి మాలికల వెంకటేశ్వర్లు(45) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. చీమకుర్తి మండలం మువ్వవారిపాలెం, గ్రామానికి చెందిన కర్ర కోత నిమిత్తం కూలి, పనికి వచ్చిన సందర్భంగా ఈ సంఘటన చోటు చేసుకున్నది. అదే గ్రామానికి చెందిన మరొక వ్యక్తి కత్తి దుర్గారావు(35), గాయాలతో ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నాడు. వెంకటేశ్వర్లు, దుర్గారావులు బుధవారం ఉదయం ఐదు గంటల సమయంలో సమీప సుబాబుల్ తోటలో చెట్లు కొట్టేందుకు అడ్డదారిలో సుబాబుల్ తోటలో నుండి వెళుతుండగా సుబాబుల్ పొలాల్లో అడవి పందులు పట్టుకునేందుకు గుర్తుతెలియని వ్యక్తులు ఏర్పాటుచేసిన తీగల తగిలి ప్రమాదానికి గురయ్యారు. గుడిపాడు సమీపంలో ని గుమ్మలం పాడు గ్రామ ఎన్ఎస్పి కాలువ చేను వద్ద విద్యుత్ ట్రాన్స్ఫారం నుండి ఒక కిలోమీటర్ దూరం విద్యుత్ వైరును పందుల నివారణకు ఏర్పాటుచేశారు. దీనిని వారు గమనించగా విద్యుత్ షాకుకు లోనయ్యారు. ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతిచెందగా దుర్గారావు గాయపడ్డాడు. సంతనూతలపాడు హెడ్‌కానిస్టేబుల్ సిహెచ్ ఉదయ్ కుమార్ దీనిపై కేసు నమోదు చేశారు.

# విద్యార్థుల్లోని సృజనాత్మకత శక్తి వెలికితీయడానికే వేసవి వినోదం




పొదిలి, మేజర్‌న్యూస్: విద్యార్థులు సెల్ఫోన్, టీవీలకు బానిసలు కాకుండా వారిలోని సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి వేసవి వినోద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా బాలోత్సవం ప్రధాన కార్యదర్శి కే సుబ్రహ్మ ణ్యం, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్‌హై అన్నారు. బుధవారం బాలోత్సవం ఆధ్వర్యంలో పిఎన్ఆర్‌కాలనీలో వేసవి వినోదప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి పొదిలి జెవివి జిల్లా కార్యదర్శి బి దేవప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్, టీవీలకు బానిసలు కాకుండా, వినూత్నంగా ఆలోచించే టట్లు చేయటానికి, వారిలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయటానికి ఈ వేసవినోద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం వారం రోజులు పాటు నిర్వహించబడుతుందని చెప్పారు. ఆసక్తి కలిగిన 4వ తరగతి నుంచి10 వ తరగతి వరకు చదివే విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొన వచ్చు అన్నారు. ఈ క్యాంపులో కథలు, పాటలు, పద్యాలు, సైన్స్ ప్రయోగాలు, మ్యాజిక్ అంశాలు, డ్యాన్స్, డ్రాయింగ్, ఓరిగామి మొదలైన అంశాల గురించి నేర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులకు ఇష్టమైన అంశాలను ఎంపిక చేసు కుని వాటిలో పరిపూర్ణమైన జ్ఞానాన్ని పొందాలని తెలిపారు. కార్యక్రమంలో పొదిలి డివిజన్ యుటిఎఫ్ నాయకులు పి.వెంకటేశ్వర్లు, నాజర్ అహ్మద్ ,గోనె శీను, సంజీవరావు, కె.వెంకటేశ్వర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన డాక్టర్ రాజేష్




ఉలవపాడు, మేజర్‌న్యూస్: సరయుస్ హాస్పటల్ డాక్టర్ రాజేష్ బుధవారం చలివేంద్రాన్ని ప్రారంభిం చారు. ఉలవ పాడు మండల పాస్టర్స్ అసోసియేషన్, సరయుస్ హాస్పటల్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యు రాజేష్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రజల కోసం, చిరు వ్యాపారులు, బాట సారులకు చల్లని నీటిని అందించడం కోసం ఈ చలివేం ద్రాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. మండల పాస్టర్స్ ప్రెసిడెంట్,లిటిల్ ఏంజెల్స్ స్కూల్ కరస్పాండెంట్ పి.రత్నకుమార్ మాట్లాడుతూ మండల పాస్టర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అనం తరం వృద్ధులకు,చిన్న పిల్లలకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎన్.కమలాకర్, ట్రెజరర్ బి.మోజస్, సరయుస్ హాస్పిటల్, లిటిల్ ఏంజెల్స్ సిబ్బంది,మండల పాస్టర్స్ పాల్గొన్నారు.